జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 7 జూన్ 2026 | సంపుటి : 01 | సంచిక : 163 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జులు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# సర్వేలు చేయిస్తున్నాం



- తప్పులు చేసిన వారిని వదిలించుకుంటాం : సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలిపెట్టం
- పార్టీకి ఓటమి లేదు, రాదు అనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం
- ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సీఎం సమావేశం
- కార్యకర్తలందరూ సీక్రెట్ పుస్తకాన్ని చదవాలి

**అమరావతి**

రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని, తేడాగా ఉన్నవాళ్లని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయకులకు తేల్చిచెప్పారు. యుద్దాన్ని గెలిపించే బాధ్యత తనదని, తనతో పాటు అలుపెరగకుండా పోరాడే బాధ్యత మీదేనంటూ శ్రేణులకు హితబోధచేశారు. ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలతో మంచిగా - మిగతా3లో



## స్పేర్ సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్

**వ్యాధి నిర్ధారణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన ఏటీఎంపై ఆరా**

**రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ రష్యా పర్యటన**

**అంతర్జాతీయ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులతో వరుస సమావేశాలు**

**అమరావతి**

రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి నారా లోకేశ్ రష్యా పర్యటన సాగుతోంది. ఇవాళ ఆయన రష్యా ప్రతిష్టాత్మక పెట్టుబడుల సదస్సులో పాల్గొనాల్సి ఉంది. అయితే ఈ సదస్సు ప్రారంభానికి కొన్ని గంటల ముందే సెయింట్ పీటర్స్‌బర్గ్ పరిసర ప్రాంతాలపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు జరిపింది. దీంతో ఆ ప్రాంతమంతటా హై-అలర్ట్ ప్రకటించారు. ఈ ఆకస్మిక దాడులతో అంతర్జాతీయ ప్రతినిధుల్లో తీవ్ర అనిశ్చితి, ఆందోళన నెలకొన్నాయి. ఆ సమయంలో మంత్రి నారా లోశ్ షెడ్యూల్ ప్రకారం పెట్టుబడిదారుల సమావేశాల్లో పాల్గొనేందుకు మాస్కో నుంచి సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు ప్రయాణిస్తున్నారు. మార్గమధ్యంలోనే ఆయనకు ఈ దాడుల వార్త తెలిసింది. భద్రతా పరిస్థితులను సమీక్షించి, పరిస్థితిని నిశితంగా గమనించిన లోకేశ్ - మిగతా3లో



## ఎస్ఐఆర్ లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు!

- త్వరలో పలురాష్ట్రాల్లో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియ
- లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు అయ్యే ఛాన్స్?!



## దేశవ్యాప్తంగా వానలే వానలు

- తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ వర్షాల హెచ్చరిక
- కేరళలో నైరుతి రుతుపవనాల ప్రవేశంతో వర్షాలు
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాలకు ఐఎండీ అలర్ట్
- ఈశాన్య రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక



## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 9 మంది మృతి!
- ఫిరోజ్‌పూర్‌లో ట్రక్కు-కంటైనర్ ఢీ
- 15 మందికి తీవ్ర గాయాలు
- ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించిన పోలీసులు
- కేరళలో టెంపో వ్యాన్, టిప్పర్ ఢీ
- ఇద్దరు మృతి- హరియాణాలో బస్సు ప్రమాదం

## 'మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు?'



- ప్రధాని నాయకత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు
- దేశంలోని ప్రతి వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని కాంగ్రెస్ ఆరోపణ
- మహిళలు, రైతులు, దళితులు, ఆదివాసీల హక్కులు దెబ్బతిన్నాయని ఖర్గే వ్యాఖ్యలు

## ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉంది

- ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఈఏసీ మీటింగ్
- దేశ ఆర్థికాభివృద్ధి వ్యూహాలపై చర్చ
- ప్రపంచ ఆర్థిక అనిశ్చితుల వేళ
- ఆర్థిక సలహా మండలి సభ్యులతో సమావేశమైన ప్రధాని మోదీ
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయి
- కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయి




# మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులు



- గోదావరి మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉపముఖ్యమంత్రి సమీక్ష
- గోదావరి జిల్లాల అధికారులతో వర్చువల్‌గా పవన్ సమావేశం
- ఘాట్లలో జరుగుతున్న ప్రగతి పనులపై పవన్ ఆరా
- ఈనెల 18తర్వాత మునికూడలికి వస్తానని తెలిపిన పవన్ కల్యాణ్

**అమరావతి**

గోదావరి పుష్కరాల సందర్భంగా మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి జరిగిన సమీక్షలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. మునికూడలిని గోదావరి మోడల్ పుష్కర పంచాయతీగా అభివృద్ధి చేయాలని ఇటీవల పవన్ ఆదేశించారు. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న ప్రగతి పనులపై ఆరా తీశారు. ఘాట్లకు వెళ్లేందుకు రహదారులు, భక్తులకు కల్పించే సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు వివరించారు. ఈనెల 18 తర్వాత తాను స్వయంగా మునికూడలికి వస్తానని పవన్? అన్నారు. మునికూడలిని నమూనాగా - మిగతా3లో



## కాక్రోచ్ పార్టీ భారీ నిరసన

- బొద్దింక మాస్కులతో హాజరైన యువత
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్‌లో భారీ నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
- బొద్దింకల మాస్కులు ధరించి నిరసన తెలిపిన యువత

# అవకాశం దక్కని వారికి ఇతర పదవులు

- టీడీపీ రాజ్యసభ అభ్యర్థులు వీరే
- అధికారికంగా ప్రకటించిన చంద్రబాబు
- భాష్యం రామకృష్ణ, సానా సతీశ్, చింతకాయల విజయ్ పేర్లు ఖరారు
- ముగ్గురి పేర్లనూ అధికారికంగా ప్రకటించిన అధినేత చంద్రబాబు
- సోమవారం నామినేషన్ వేయనున్న ముగ్గురు అభ్యర్థులు

**హైదరాబాద్**

తెలుగుదేశం రాజ్యసభ అభ్యర్థుల కసరత్తు కొలిక్కి వచ్చింది. భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్ పేర్లు ఖరారు చేస్తు అభ్యర్థులకు అధినేత నుంచి పిలుపు వచ్చింది. పార్టీ అధికారిక ప్రకటన జారీ చేసింది. సామాజిక సమతుల్యత అంకిత భావం, యువతకు పెద్ద పీట వేస్తూ రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక జరిగింది. చింతకాయల విజయ్ పాత్రుడు, సానా సతీష్, భాష్యం రామకృష్ణలను రాజ్యసభ అభ్యర్థులుగా అధినేత - మిగతా3లో

# ఎస్ఐఆర్ లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు!



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగియగా, త్వరలో తెలంగాణలోనూ ప్రారంభం కానుంది. అయితే, ఎస్ఐఆర్ అనంతరం విడుదల చేసిన ఓటరు లిస్ట్?లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా బంగాల్‌లో కొలువుదీరిన సువేందు అధికారి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అనర్హులైన లబ్ధిదారులు, అక్రమ విదేశీ పౌరుల రేషన్? కార్డులను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరా శాఖ ఆదేశాలు జారీ చేసింది. 2026 ఓటరు లిస్టులో అనర్హులుగా తేలిన పీడీఎస్ లబ్ధిదారులను గుర్తించి వారి పేర్లను రేషన్ కార్డు నుంచి తొలగించనున్నారు. వాస్తవానికి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జూన్ 4నే విడుదలయ్యాయి. అంతేకాదు, ఈ ప్రక్రియను త్వరితగతిన జూన్? 15 నాటికి పూర్తి చేయాలని కంకణం కట్టుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టంగా సూచించింది. రాష్ట్ర ఆహార పంపిణీ వ్యవస్థలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన అక్రమాలను తొలగించేందుకు ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంలో ఫుడ్ అండ్? కార్పొరేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అశోక్? కిర్తానియా, ఆహార శాఖను పూర్తిగా అవినీతి రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు. 'ఖాద్య సాథి' పథకం కింద ఏటా ప్రభుత్వం వెచ్చించే వందల కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టకుండా చూడటమే సువేందు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### లిస్టులో పేరు లేకుంటే రేషన్ కట్?!

అయితే, బంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. అయితే, అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరించడానికి చేపట్టిన 'జూణణ' (అందుబాటులో లేనివారు, నివాసం మారినవారు, మరణించినవారు లేదా నకిలీలు) పరిశీలన ప్రక్రియను ఇప్పుడు రేషన్ కార్డుల రద్దుకు ప్రధాన సాధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే, అందుకు సంబంధించి ప్రత్యేకంగా ఐదు కేటగిరీల వినియోగదారులను గుర్తించి వారి కార్డులను రద్దు చేయనున్నారు. మొదటిగా 2015 డిసెంబర్ 16 నాటి డ్రాఫ్ట్ లిస్ట్‌లో లేనివారు, ఫామ్-6 ద్వారా జాబితాలో మళ్లీ పేరు నమోదు చేసుకోని వారి కార్డులు రద్దు అవుతాయి. రెండోది, మ్యాపింగ్ చేయకుండా ఉండి, విచారణ తర్వాత తిరస్కరణకు గురైన వ్యక్తులను ఈ జాబితాలో చేరుస్తారు. ఇక, మూడో, నాల్గవ కేటగిరీల కింద, డ్రాఫ్ట్ లిస్ట్ రెండో దశలో మినహాయించిన వారి కార్డులు, న్యాయపరమైన తీర్పు తర్వాత తొలగించిన వారి కార్డులు ఇకపై చెల్లుబాటు కావు. అంతేకాకుండా, 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీలో 'జూణణ'గా గుర్తించిన వారిని తనిఖీ చేసి కార్డులను రద్దు చేస్తారు.

### కొంతమందికి తాత్కాలిక ఉపశమనం

అయితే, ఈ కఠిన నిబంధనల నుంచి కొంతమందికి తాత్కాలిక ఉపశమనం లభించనుంది. ఎస్ఐఆర్ ట్రిబ్యునల్‌లో తమ పేరు చేర్చాలని అప్పీల్ చేసుకున్న వారు, లేదా పౌరసత్వ సవరణ చట్టం కింద పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారి రేషన్ కార్డులను ప్రస్తుతానికి అమలులోనే ఉంటాయి. అలాగే వారి దరఖాస్తులు లేదా అప్పీళ్లు పూర్తయ్యే వరకు వారికి ఎప్పటిలాగే రేషన్ సరుకులు అందుబాటులో ఉంటాయి. అయితే, ఈ మినహాయింపు పొందాలంటే లబ్ధిదారులు తమ దరఖాస్తుకు సంబంధించిన సరైన పత్రాలను ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఏరియా ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయికి వచ్చి ఈ పత్రాల నిజానిజాలను స్వయంగా పర్యవేక్షిస్తారు. ఒకవేళ వ్యక్తి తన క్లెయిమ్‌కు మద్దతుగా చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించడంలో విఫలమైతే, సంబంధిత అధికారి రేషన్ కార్డు రద్దుకు సిఫార్సు చేస్తారు. దాని ఆధారంగా ఉన్నతాధికారులు తుది నిర్ణయం వెలువరిస్తారు.

# ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉంది



ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్?పై, అలాగే ప్రపంచంపై చూపే ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. రిజర్వ్? బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశం జరిగిన మరుసటి రోజే ఈ సమావేశం జరగడం గమనార్హం.

### భారత్ వృద్ధి పథం

కాగా, శుక్రవారం ఆర్‌బీఐ గవర్నర్ కీలక ప్రకటనలు చేశారు. ప్రస్తుతం భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, సప్లై చెయిన్ అంతరాయాలు ఉన్నప్పటికీ, రెపోరేటును 2.52 శాతం వద్ద యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంలో తాము తటస్థ వైఖరిని అవలంబిస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ, స్థూల ఆర్థిక పరిస్థితులను సమీక్షించిన తర్వాత, లిక్విడిటీ అడ్జస్ట్‌మెంట్ ఫెసిలిటీ కింద రెపో రేటును మార్చకుండా 5.25 శాతం వద్దే ఉంచాలని ఎంపీసీ నిర్ణయించిందని చెప్పారు. దీని ప్రకారం, స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ 5 శాతం వద్ద, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.5 వద్ద కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన అనిశ్చితితో ఉందని, కీలకమైన వాణిజ్య మార్గాలు, సప్లై చెయిన్‌లకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటికి తోడు మార్కెట్ ఒడుదొడుకులు లాంటి సవాళ్లు ఎదుర్కొంటున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే గతంలో వచ్చిన ఇలాంటి పరిస్థితులతో పోల్చితే, నేడు భారత్? మరింత పటిష్టంగా ఉందని, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని అన్నారు. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న అవాంతరాలను మనదేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి వచ్చిన ఒక అవకాశంగా పాలసీదారులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

### ఇంధన దిగుమతులు తగ్గించుకోవాలి!

పశ్చిమాసియా సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, గత నెలలో ప్రధాని మోదీ భారత పౌరులకు 7 విజ్ఞప్తులు చేశారు. ప్రధానంగా దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడడం తగ్గించాలని, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఉపయోగించి, దేశ ఆర్థిక రక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. వీటితోపాటు ఇంటి నుంచి పనిచేయడం (వర్క్? ఫ్రమ్? హోమ్?)కు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంధన వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. కనీసం ఒక ఏడాదిపాటు విదేశీ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే వాడాలని, వంట నూనెల వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్) వైపు మళ్లాలని, బంగారం కొనుగోళ్లను నియంత్రించాలని పేర్కొన్నారు. అంతేకాదు ముడి చమురు ధరల్లో వచ్చే ఒడుదొడుకులను తట్టుకోవడానికి, భారతదేశ రవాణా విధానంలో మార్పు రావాలని ప్రధాని మోదీ కోరారు. మెట్రో, ప్రభుత్వ రవాణా సౌకర్యాలను ఉపయోగించాలని, పెట్రోల్?, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు వాహనాలు తప్పనిసరి అయినప్పుడు 'కార్ పూలింగ్?' పద్ధతిని ఎంచుకోవాలని, వీలైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగాన్ని పెంచాలని సూచించారు. వస్తువుల రవాణా కోసం రైల్వే మార్గాలను వాడుకోవాలని అన్నారు.

### అంచనాలను మించి

ఇదిలా ఉండగా, జూన్ 5న విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం (క్యూ4)లో భారత ఆర్థిక వ్యవస్థ మార్కెట్ అంచనాలకు మించి రాణించింది. వార్షిక ప్రాతిపదికన వాస్తవ స్థూల దేశీయోత్పత్తి (రియల్ జీడీపీ) వృద్ధిరేటు 7.8 శాతంగా ఉండగా, పూర్తి సంవత్సర వృద్ధి రేటు 7.7 శాతంగా నమోదు అయ్యింది. స్థిర ధరల ప్రకారం, 2025-26 నాలుగో త్రైమాసికంలో వాస్తవ జీడీపీ రూ.87.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.81.40 లక్షల కోట్ల కోట్ల కంటే చాలా ఎక్కువ. ఇక ప్రస్తుత త్రైమాసికానికి నామినల్ జీడీపీ రూ.94.65 లక్షల కోట్లుగా అంచనా.

# కాక్రోచ్ పార్టీ భారీ నిరసన



దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శనివారం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది యువత, విద్యార్థులు ఆందోళనలో పాల్గొన్నారు. దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం పెంచాలని, పరీక్షలు, నియామక ప్రక్రియల్లో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్న పలువురు యువకులు బొద్దింకల మాస్కులు ధరించి, చేతుల్లో పూలతో నిరసన వ్యక్తం చేశారు. కొంతమంది పాఠశాల విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.

### 'విద్యా వ్యవస్థపై అసంతృప్తి'

దేశ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ఉద్దేశంతో తాము ఢిల్లీకి వచ్చినట్లు నిరసనలో పాల్గొన్న మధ్యప్రదేశ్?కు చెందిన విద్యార్థి రాహుల్ ఓఝియా 'ఈటీవీ భారత్'?కు తెలిపారు. నీట్ ప్రశ్నాపత్రం లీక్, సీబీఎస్ఈ, సీయూఈటీ-యూజీ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యలపై తమ ఆందోళన కొనసాగుతోందని చెప్పారు. ఈ నిరసనల ద్వారా విద్యా వ్యవస్థలో సంస్కరణలు వస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఢిల్లీకి చెందిన మరో విద్యార్థి అంకిత్ గౌతమ్ మాట్లాడుతూ, దేశ విద్యా వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు కేంద్ర విద్యాశాఖ బాధ్యత వహించాలని అభిప్రాయపడ్డారు. తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకులు, పరీక్షల నిర్వహణలో లోపాలపై యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందని తెలిపారు. విద్యా వ్యవస్థలో మెరుగుదల కోసం జవాబుదారీతనం అవసరమని, అందుకే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

### యువత భయపడదంటూ అభిజీత్ వ్యాఖ్యలు

అమెరికా నుంచి ఢిల్లీకి వచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే విమానాశ్రయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆత్మకథ పుస్తకాన్ని పట్టుకుని కనిపించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ యువత ఇకపై భయపడబోదని, తమ హక్కుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ ఉద్యమం శాంతియుత ప్రజాస్వామ్య పోరాటమని, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం యువత ఏకమవుతోందని పేర్కొన్నారు.

### జవాబుదారీతనం కావాలన్న సీజేపీ

గత నెల రోజులుగా వెలుగులోకి వచ్చిన పరిణామాలు విద్యాశాఖ పనితీరు, పరీక్షల నిర్వహణలో ఉన్న లోపాలను బయటపెట్టాయని సీజేపీ ప్రతినిధి ఆరోపించారు. ఇటీవల సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ చైర్మన్, కార్యదర్శుల బదిలీలను ప్రస్తావిస్తూ, యువత కోరుకుంటున్నది కేవలం అధికారుల బదిలీలు కాదని, నిజమైన జవాబుదారీతనమని పేర్కొన్నారు. సమస్యల మూల కారణాలను పరిష్కరించే చర్యలే అవసరమని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశాల్లో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అవసరమని నిరసనకారులు స్పష్టం చేశారు.

### కట్టుదిట్టమైన భద్రత

జంతర్‌మంతర్‌లో నిరసన నిర్వహించేందుకు ఢిల్లీ పోలీసులు అధికారిక అనుమతి ఇచ్చినట్లు సీజేపీ తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ధర్నా, ప్రదర్శన చేపట్టేందుకు అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ముందుగానే అందిందని పోలీసులు వెల్లడించారు. నిరసన నేపథ్యంలో జంతర్ మంతర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆందోళన ప్రదేశానికి వెళ్లే రహదారుల వద్ద బ్యారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, నగర సరిహద్దు ప్రవేశ ద్వారాలు, ఇతర సున్నిత ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ఢిల్లీలో పాటు కీలక ప్రాంతాల్లో వెయ్యికి పైగా పోలీసు సిబ్బందిని విధుల్లో నియమించారు. శాంతిభద్రతలకు భంగం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.

## దేశవ్యాప్తంగా వానలే వానలు

కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు రోజుల్లో దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం వెల్లడించింది. జూన్ 6 నుంచి 12వ తేదీల వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తాజాగా పేర్కొంది. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా కోస్తా ప్రాంతాలు సహా మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఇక ఈశాన్య భారతంలోని అన్ని ఏడు రాష్ట్రాల్లో జూన్ 12 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అసోం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొంది. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అండమాన్ నికోబార్ దీవులు, బంగాల్ బెంగాల్, సిక్కిం ప్రాంతాల్లో కూడా విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఈ ప్రాంతాల్లో జూన్ 12 వరకు వర్షాలు కొనసాగవచ్చని అంచనా వేసింది.

### భారీ నుంచి అతి భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాల ప్రభావం పశ్చిమ తీర ప్రాంతాల్లో మరింత స్పష్టంగా కనిపిస్తోంది. కర్ణాటక తీర ప్రాంతాలు, కేరళ, గోవా, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లో వరుసగా పలురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఆయా రాష్ట్రాల యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో గత కొన్ని రోజులుగా వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. వర్షాలు, ఉరుములు, ఈదురుగాలుల కారణంగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తగ్గాయి. శుక్రవారం ఢిల్లీలో గరిష్ఠ ఉష్ణోగ్రత 35.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణ స్థాయి కంటే 4.2 డిగ్రీలు తక్కువ. కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

శనివారం ఢిల్లీలో పాక్షిక మేఘావృత వాతావరణం కొనసాగుతుందని ఐఎండీ అంచనా వేసింది. తేలికపాటి వర్షాలు, ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, మత్స్యకారులు ప్రత్యేక అప్రమత్తత పాటించాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. అరేబియా సముద్రం, బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నైరుతి అరేబియా సముద్రానికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, కొన్ని సందర్భాల్లో అవి 65 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని పేర్కొంది.

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

పంజాబ్‌లో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పికప్? ట్రక్కు-కంటైనర్ ఢీకొన్న ఘటనలో 9 మంది మృతిచెందారు. 15 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు, ఒక బాలుడు ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ట్రక్కులో దాదాపు 25 మందికి పైగా ఉన్నారని, వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు తెలిపారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఫాజిల్కా- ఫిరోజ్‌పుర్ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. జలాలాబాద్?లో ఒకే కుటుంబానికి చెందిన సుమారు 27 మంది, తమ కుటుంబ సభ్యురాలి అస్థికలను నిమజ్జనం చేయడానికి అమృత్‌సర్‌లోని దేరా బియాస్?కు శనివారం ఉదయం బయలుదేరారు. అయితే, ట్రక్కు డ్రైవర్? వాహనంపై నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న పికప్ వ్యాన్‌ను ఢీకొట్టాడని, అనంతరం కొంత దూరం ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

### నుజ్జు నుజ్జు అయిన పికప్ ట్రక్కు

అయితే, సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యల్లో పాల్గొన్నారు. వాహనంలో చిక్కుకున్న వారిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలిలోనే నలుగురు మరణించారని, మరో నలుగురు ఆసుపత్రికి తరలించే మార్గంలో మృతిచెందారని పోలీసులు తెలిపారు. మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, పోస్టుమార్టం జరుగుతోందని చెప్పారు. అలాగే, గాయపడిన వారిలో కొంతమందిని ఫరీద్?కోట్?కు రిఫర్? చేశారు. అయితే, ప్రమాద తీవ్రతకు పికప్? ట్రక్కు నుజ్జు నుజ్జు అయ్యిందని తెలిపారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### టెంపో వ్యాన్, టిప్పర్ ఢీ

అలాగే, కేరళలోని మళప్పురం జిల్లాలో మరో ఘటన జరిగింది. టెంపో వ్యాన్, టిప్పర్ లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించగా, మరో 20 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కోజికోడ్-పాలక్కాడ్ రహదారిపై పెరియంబలం సమీపంలోని పుల్లిక్కల్ వద్ద అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతులు, టెంపో వ్యాన్ డ్రైవర్ రాజు (38), ప్రయాణికురాలు రమణి (65)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ పాలక్కాడ్ నివాసితులని చెప్పారు. అయితే, ప్రమాదానికి గురైన వ్యాన్‌లో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నారని, వారంతా తీర్థయాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. అయితే, ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో భారీ వర్షం కురుసిందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామని తెలిపారు. మరోవైపు, టెంపో వ్యాన్‌లోని 16 మంది ప్రయాణికులు కోజికోడ్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చేరారని, వారి పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. టిప్పర్ లారీ డ్రైవర్, అందులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు వ్యక్తులు కొండోట్టిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారని పోలీసులు తెలిపారు. కాగా, ఈ విషయంపై పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### హరియాణాలో బస్సు ప్రమాదం- 8 మందికి గాయాలు

హరియాణాలో బస్సు ప్రమాదం జరిగింది. ఢిల్లీ నుంచి మనాలికి వెళ్తున్న బస్సు హరియాణాలోని కర్నాల్ జిల్లాలో జాతీయ రహదారిపై ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కనీసం ఎనిమిది మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఢిల్లీ-మనాలి వెళ్తున్న వోల్వో బస్సు ఒక ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టిందని, అనంతరం మరో ట్రక్కు, ట్రాక్టర్?ను ఢీకొట్టిందని పేర్కొన్నారు. గాయపడిన వారిని తారావోరి సివిల్ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. అయితే, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

## 'మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు?'

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. దేశంలోని అన్ని వర్గాల ప్రజల హక్కులు, ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించిన కాంగ్రెస్, అసలు మోదీ ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారంటూ ప్రశ్నించింది. మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, విద్యార్థులు సహా సమాజంలోని ప్రతి వర్గం ప్రభుత్వ విధానాల వల్ల నష్టపోతోందని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ఎక్స్?లో ఖర్గే పాత ప్రసంగానికి సంబంధించిన ఓ వీడియోను పంచుకుంది. ఆ వీడియోలో రాజ్యసభలో మాట్లాడుతున్న ఖర్గే, కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను విస్మరిస్తోందని ఆరోపించారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి ప్రాథమిక సూత్రాలను పక్కనపెట్టి దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. "మీరు ఎలాంటి భారత్‌ను నిర్మించాలనుకుంటున్నారు? ప్రజల పన్నుల డబ్బుతో అనేక పథకాలు ప్రారంభించి ప్రచారం చేయడం ద్వారా కొంతకాలం ప్రజలను మభ్యపెట్టవచ్చు. కానీ మహిళలు, రైతులు, పేదలు, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, విద్యార్థుల హక్కులను దెబ్బతీశారు. దీంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు" అని ఖర్గే పేర్కొన్నారు. అదే సమయంలో ఇటీవల పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కూడా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుంది. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇంధన ధరల పెంపును తీవ్రంగా తప్పుబట్టారు.

# రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ





**చేసిన ఎమ్మెల్యేఎంజీఆర్.**

**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండలం కోదూరు గ్రామ పంచాయతీలో గ్రామసభ మరియు రీ-సర్వే కార్యక్రమంలో పాల్గొని రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్. రైతులకు పూర్తి భరోసా కల్పిస్తున్న రాజముద్ర పాసుపుస్తకాలు - ఎమ్మెల్యే ఎంజీఆర్. పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం కోదూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభ మరియు రీ-సర్వే కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రైతులకు కొత్త పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేసేందుకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో జగన్ ఫోటోతో ఉన్న పాసుపుస్తకాల్లోని లోపాలను సవరించి, ప్రస్తుతం కేవలం ప్రభుత్వ రాజముద్ర మరియు క్యూఆర్ కోడ్ తో అత్యంత పారదర్శకంగా కొత్త పాసుపుస్తకాలను రూపొందించామని పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన రైతులకు స్థానిక గ్రామసభల ద్వారా రెవెన్యూ సిబ్బంది ఈ పాసుపుస్తకాలను అందజేయనున్నారని తెలిపారు. వెబ్‌ల్యాండ్ వివరాలతో కూడిన ఈ కొత్త పాసుపుస్తకాలు రైతులకు భూ హక్కుల విషయంలో మరింత భరోసా కల్పిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సంక్షేమం మరియు భూ రికార్డుల పారదర్శకతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి మండల నాయకులు,రైతులు, మండల అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందేళ్ళకు పలిచ్చిన వాహనదారుల చిరునవ్వులు...



**ప్రజా జ్యోతి -** మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామం మీదగా హైదరాబాద్ టు విజయవాడ జాతీయ రహదారి(చీఎ-65) అని పిలుస్తారు ఈ రహదారి మార్గం నుండి ప్రయాణించే ప్రయాణికులు మరియు వాహనదారులు. ఇతర పట్టణాలకు గ్రామాలకు వెళ్లాలంటే వారికి నరకయాతన అందులో సింగిల్ రోడ్డు ఎక్కడ చూసినా గుంతలు భారీ ట్రాఫిక్ ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గమ్యం చేరుతామా లేదా నిత్యము భయం భయంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి గతంలో ఎన్నో ప్రమాదాలు వాహనాలు ఢీకొనడం మృత్యువాత పడిన వారు ఎందరో తీవ్ర గాయాలైన వారు మరికొందరు ఇలా చెప్పుకుంటూ పోతే చెప్ప సౌఖ్యము కానీ ప్రమాదాలు ఎన్నో జరిగాయి ఎన్నో ఏళ్లగా పట్టిపీడిస్తున్న వాహనాలు రహదారి ఫోర్ లైన్ హైవే ఏర్పాటు చేయటంపై అధికారులను, గ్రామ వాహనదారులు గ్రామ ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

# జిన్నూరు శాఖా గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం






**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జూన్ 7** పోడూరు మండలం జిన్నూరు శాఖా గ్రంథాలయంలో గత 40 రోజులుగా జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం శనివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన ముగింపు సభకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బూడి కృష్ణ అధ్యకత వహించారు. ప్రధాన కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు సభా కార్యక్రమాన్ని నిర్వహిం చారు సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకొల్లు ఏఎంసి వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు మాట్లాడుతూ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం స్థానిక విద్యార్థులు ఎంతోమంది వచ్చి పాల్గొనడం అభినందనీయమన్నారు. గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీల వలన వారి బహుమతులు పొందడ మే కాకుండా మేధాశక్తిని పెన్నిందించుకోవడం జరుగుతున్న దన్నారు విద్యా ర్థులను ప్రోత్సహించడానికి బహుమతులను అందజేసిన దాతల సహకారం అభివృద్ధికి తోడ్పాటు అందిం చడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సెల్ఫోన్లను పక్కన పెట్టి విద్యాధి ,కులు కావాలని అయన అన్నారు. కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ దేవళ్ల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం గ్రంథాలయాని కి రావటం అలవర్చుకోవాలన్నారు. గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరం విజయవంతానికి ముందుకు వచ్చి సహకరిం చిన ఉపాధ్యాయు లకు, వాలంటీర్ గా సేవలు అందించిన వారికి అభివృద్ధి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేసు_న్నామన్నారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహు మతులను అందచేశారు. స్థానికులు గిరికి గోపాలకృష్ణ కాటం భారతి కే మధుసూదన్ రావు బండారు వెంకటరమణ జి దుర్గా మల్లేశ్వరి టీ వీరభద్ర కుమారి డి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు

## అనాథలు,వికలాంగులకు అండగా స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్



**హోళగుంద, జూన్ 06, ప్రజా జ్యోతి న్యూస్ -** అనాథ వృద్ధ మహిళలు, వికలాంగుల కష్టాలను గుర్తించిన స్వామి వివేకానంద ట్రస్ట్ - ఆదోని, భారత్ యూత్ అసోసియేషన్ - హోళగుంద వారు మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ నెలతో పాటు గత 53వ నెలలుగా క్రమం తప్పకుండా స్థానిక నిరుపేద కుటుంబాలైన హోటల్ ఈరన్న-ఎర్రమ్మ దంపతులకు, మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మకు, అలాగే గ్రామంలో సేవలు అందిస్తున్న గుర్కా కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. అర్హులైన నిరుపేద వికలాంగులను గుర్తించి,ప్రతి నెల సాయం అందిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ స్వామి వివేకానంద ట్రస్ట్, భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్సార్ పార్టీసానుభూతిపరు






**ఓట్లను తొలగించకుండా చూసుకోవడమే వైసీపి పార్టీ లక్ష్యం**

**బనగానపల్లె(కొలిమిగుండ్ల) ప్రజాజ్యోతి :జూన్=06** కొలిమిగుండ్ల మండల కేంద్రం జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబో తుల పాపిరెడ్డి గారి కార్యాలయం ఆవరణం లో యస్ ఐఆర్ ఓటర్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి వైఎస్సార్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగించకుండా చూసుకోవడమే వైఎస్సార్పీపీ పార్టీ లక్ష్యం.అన్నారు ప్రతి వైఎస్సార్పీపీ పార్టీ బిఎల్ ఎ జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆయన అన్నారు దొడ్డిదారిన మళ్ళీ అధికారంలోకి రావడానికిచంద్రబాబు చూస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సిద్ధంరెడ్డి రామ్ మోహన్ రెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, పేరం నందకిశోర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, కొలిమిగుండ్ల మండల వైఎస్సార్పీపీ నాయకులు, కార్యకర్తలు. పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరులో 'పబ్లిక్ గ్రీవెన్స్' కార్యక్రమం**



**ఆలూరు/హోళగుంద,జూన్ 06, ప్రజా జ్యోతి న్యూస్ -** ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయం గా పనిచేస్తున్నామని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ప్రత్యేక "గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ వ్యక్తిగత, గ్రామాల్లోని సామాజిక సమస్యలను నేరుగా విన్నవించుకున్నారు. అర్జీలను స్వీకరించిన ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి.. అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి గారు మాట్లాడుతూ..... ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తు న్నామన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానని స్పష్టం చేశారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ఆలూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, మరియు అహర్నిశలు శ్రమిస్తున్న టిడిపి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు,ముఖ్య నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, జనసేన, బీజేపీ నాయకులు మరియు భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూనవరం గ్రంథాలయంలో ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

**విజేతలకు బహుమతులు, విద్యార్థులకు ప్రోత్సాహక సర్టిఫికెట్ల ప్రదానం**





**కూనవరం, జూన్ 6: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం కూనవరం గ్రామ గ్రంథాలయంలో గత నెల 28వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులు శనివారం ఘనంగా ముగిశాయి. ఉభయగోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు విద్యా నైపుణ్యాలు, కళా--సాంస్కృతిక అంశాలు, జనరల్ నాలెడ్జ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ అవగాహన వంటి విభిన్న అంశాలపై శిక్షణ అందించారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ పిల్లలు ఆరుబయట అనవసరంగా తిరగకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకునేలా ఈ తరగతులు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడంతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ శాఖ మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు, పోడియం అప్పారావు, కూనవరం గ్రంథాలయ వైస్ చైర్మన్ ఎచ్చు రవి, చైర్మన్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు ఆధునిక సాంకేతికత, సామాజిక అవగాహన, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లోనూ ముందుండాలని సూచించారు. వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి, వారి భవిష్యత్ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న 8మందికి సొంత నిదులతో నెలకు 3 వేల పెన్షన్ల ఇస్తున్న బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె జూన్=06ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంలో, అనారోగ్యంతో బాధపడుతోన్న 8 మందికి, సొంత నిధులతో ప్రతి నెలా ఏడుగురికి రూ. 3వేల మరియు ఒకరికి రూ. 2 వేల చొప్పున పెన్షన్ అందిస్తోన్న మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరారెడ్డి . కైపాలో ముగ్గురు, సంకలాపురంలో ఇద్దరు, చెరువు పల్లెలో ఇద్దరు మరియు కొలిమిగుండ్లలో ఒక్కరు చొప్పున పెన్షన్ అందుకుంటున్నారు.

# దశాబ్దాల కల..."చెదిరి"పోతోంది....!

'సి.సి. రోడ్డుపై 'భారీ' నిర్లక్ష్యం



**హొళగుంద,జూన్ 06, ప్రజా జ్యోతి న్యూస్ -** గత 30 ఏళ్లుగా హొళగుంద ప్రజలు వేయికళ్లతో ఎదురుచూసిన స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు గల దారిలో సి.సి.రోడ్డు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. కాంట్రాక్టర్ ఎంతో నాణ్యతా ప్రమాణాలతో ఈ రోడ్డును నిర్మించినప్పటికీ,కొందరి నిర్లక్ష్యం వల్ల ఈ నూతన రోడ్డు అప్పుడే దెబ్బతినడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. నిర్మాణం పూర్తయిన కొద్దిరోజుల్లోనే భారీ ఇనుప చైన్ జెసిపిలు, క్రేన్లు, హిటాచీలు ఈ నూతన రోడ్డుపై విచ్చలవిడిగా తిరగడం వల్ల రోడ్డు కంకర్లు తేలి చెడిపోతుంది.కొందరు ట్రాక్టర్ గేజ్ వీల్స్ వేసుకుని, మరికొందరు ట్రాక్టర్లకు కట్టెలు కట్టుకుని రోడ్డుపై లాక్కుంటూ వెళ్తుండడంతో రోడ్డు దెబ్బతింటోంది.అదేవిధంగా ఆటోలు, ద్విచక్ర వాహనాలకు ఇనుప కడ్డీలను కట్టి రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లడం వల్ల రోడ్డు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం పొంచి ఉంది.మన నిర్లక్ష్యం వల్ల రాకరాక వచ్చిన రోడ్డు పాడై పోతే మళ్లీ ఇబ్బంది పడేది మనమేనని, ఈ రోడ్డును కాపాడుకోవాల్సిన సంపూర్ణ బాధ్యత ప్రజలపైనే ఉందన్న విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది. గ్రామంలోని సి.సి. రోడ్ల సంరక్షణకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బాధ్యత వహించాలి. రోడ్లను నష్టపరిచే విధంగా ప్రవర్తించే వారిని నిలువరించడంతో పాటు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేల చూడాల్సిన బాధ్యత మనందరిపై ఎంతైనా ఉంది.

# అంజలి మృతి జీర్ణించలేకపోయాను తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

:-చిన్న వయస్సులో మృతి చెందడం చాలా బాధాకరం...,
కుటుంబ సభ్యులను ఓదార్చి మృతి దేహానికి పూల మాల
వేసి నివాళులు అర్పించిన అడివప్ప గౌడ్...



కౌతాళం,జూన్ 06 ప్రజా జ్యోతి కౌతాళం మండలంలోని వల్లూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంజలి ఆడబిడ్డకు జన్మించి,మృతి చెందడం చాలా బాధాకరమని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ దిగ్భ్రాంతికి గురయ్యారు.ఈ సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ అంజలి కర్నూలు హాస్పిటల్ లో ఆడబిడ్డ కు జన్మ ఇచ్చి చనిపోవడంతో గ్రామానికి విషాదం అని తెలిపారు. అంజలి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు చూసి చాలా బాధపడ్డానని తెలిపారు.చిన్న వయస్సులో మృతి చెందడం దురదృష్టమని ఆవేదన చెందారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అడివప్ప గౌడ్ ధైర్యం చెప్పారు.పార్థ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అడివప్ప గౌడ్ వెంట తెలుగు తమ్ముళ్లు, గ్రామస్తులు ఉన్నారు.

# వైసీపీ సోషల్ మీడియా సైనికుడు అనారోగ్యంతో మృతిచెందిన రవీంద్రనాథ్ గౌడ్



**బనగానపల్లె (కొలిమిగుండ్ల) ప్రజాజ్యోతి :జూన్=06** గతనెల 13 వ తేదీన కొలిమిగుండ్ల మండలం అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైనికుడు రవీంద్రనాథ్ గౌడ్ (చిన్ని) వయసు (27 సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది. నేడు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్నివిధాల అండగా ఉంటాను అని హామీ ఇచ్చిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. ఈకార్యక్రమంలో సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు శివారెడ్డి, కొండయ్య గౌడ్,ఓబులేసు యాదవ్, వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ రాజు యాదవ్, చంద్రారెడ్డి,గుర్రప్ప,రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గోన్నారు

# కూనవరంలో రెండో రేషన్ షాపు ప్రారంభం

-- ప్రజలకు మరింత చేరువలో పౌర సరఫరా సేవలు! కూటమి ప్రభుత్వ నిర్ణయంతో కూనవరంలో నూతన రేషన్ షాపు ప్రారంభం
-- ఎడవల్లి భాస్కరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం
త్యావసర సరుకుల పంపిణీ మరింత సులభతరం
-- గ్రామ ప్రజలకు మెరుగైన సేవలందే అవకాశం





**కూనవరం జూన్ 6 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా కూనవరం మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరో అడుగు ముందుకేస్తూ కూటమి ప్రభుత్వం ఎంపిక చేసిన రేషన్ డీలర్ జోడి వెంకటేశ్వరి ఆధ్వర్యంలో గ్రామంలోని రెండో చౌక ధరల దుకాణం (రేషన్ షాపు)ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త రేషన్ షాపు ప్రారంభంతో సరుకుల పంపిణీ మరింత వేగవంతం కావడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నూతన డీలర్గా బాధ్యతలు స్వీకరించిన జోడి వెంకటేశ్వరికి గ్రామస్తులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# మెలియాపుట్టి మండల కేంద్రంలో గల గ్రంధాలయంలో ప్రతి ఏడాది చదువుతున్న విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు





**మెలియాపుట్టి (ప్రతినిధి) ప్రజాజ్యోతి జూన్ 06** రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాలలో వేసవి కాలంలో ప్రతి ఏడాది మన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతుల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా మెలియాపుట్టి మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో స్థానిక గ్రంథాల అధికారిని ఆర్. అనురాధ గారి ఆధ్వర్యంలో వేసవికాలంలో 40 రోజుల పాటుగా 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్నవిద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను దిగ్విజయంగా నిర్వహించి, విద్యార్థినీ విద్యార్థులకు విద్యతోపాటుగా పలు ఆటపాటలలో శిక్షణను ఇవ్వడం జరిగినది. ఈరోజు కార్యక్రమం ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయం ఆవరణలో 40 దినాలుగా ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొన్న సుమారుగా 45 మంది విద్యార్థులకు ఫ్లాంక్స్ మరియు జామెంట్రీ బాక్స్ లను, పెన్,పెన్సీలను బహుమతులుగా మన ప్రియతమ శాసనసభ్యులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) గారి సౌజన్యంతో టిడిపి శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గము ఆర్గనైజింగ్ సెక్రటరీ (కార్యనిర్వహణ కార్యదర్శి) అనపాన. రాజశేఖర్ రెడ్డి మరియు ఎంఈఓ- 2 పద్మనాభం గారి చేతుల మీదగా పలువురు విద్యార్థులకు అందజేయడం జరిగినది. అలాగే ఈ శిక్షణ తరగతుల నిర్వహణకు 40 రోజులుగా విద్యార్థులకు గ్రంథాలయ అధికారిని ఆర్ . అను రాధ గారితో పాటుగా శిక్షణనుచ్చిన డోల. క్రాంతి కుమార్, రాయల.మని, ధనుంజయ, గాలి ప్రియంక తదితర లైబ్రరీ రీడర్స్ ను అభినందిస్తూ బహుమతులను అందజేయడం జరిగినది. ఈ లైబ్రరీలో క్రమశిక్షణతో నిత్యము రీడర్ గా హాజరై కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన మెలియాపుట్టికి గ్రామానికిచెందిన గాలి శంకరను అభినందిస్తూ సన్మానం చేయడం జరిగినది. ఈ వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమన్ని క్రమశిక్షణతో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలతో, విద్యార్థులతో నిత్యము సరదాగా సందడిగా నిర్వహించిన స్థానిక గ్రంథాలయ అధికారిని ఆర్ .అనురాధ గారిని ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు విద్యార్థుల తల్లి,దండ్రులు గ్రామ పెద్దలు, విద్యార్థులు అభినందిస్తూ ఆమెను ప్రశంసించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్ ప్రతినిధి రేఖాన. వాసు పంచాయతీ కార్యదర్శి శిష్టు. కిషోర్ కుమార్, గాలి రామారావు, నక్కల. సీతయ్య రెడ్డి గాలి. రామకృష్ణ ,లంక. బృందావన్ కమ్మ కట్ల. మని, మాడుగుల రమణ, స్థానిక యువత పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

# మహిళా ఈ జాతాని జయప్రదంచేయాలి

**నంద్యాల:జూన్=06 ప్రజాజ్యోతి** ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జాతాని జయప్రదం చేయాలని 1 డీలిమిటేషన్ షరతులు లేని మహిళా రిజర్వేషన్ కల్పించాలని 2 స్వేచ్ఛ సమానత్వం సాధికారత కోసం మహిళకు రక్షణ భద్రత కల్పించాలని 3 ఢిల్లీ నుంచి గల్లీ వరకు వయసుకు పరిమితి లేకుండా అత్యాచారాలు దాడులు అరికట్టకపోగా ఉన్న చట్టాలను పటిష్ట పరచలేని నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 4 గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉచ్చలవిడి మద్యం నియంత్రించాలని 5 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసివేసి జిరాంజీ పథకాన్ని ప్రవేశపెట్టి కష్టజీవుల శ్రమ తాకట్టు పెట్టిన వైఖరికి వ్యతిరేకంగా 6 యువ మహిళలకు ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ భృతి కల్పించాలని 7 రైతుల వలసలు ఆత్మహత్యలు నివారించాలంటే సాగునీరు త్రాగునీరు పంట నష్టపరిహారం రుణమాఫీలు చేయాలని 8 విద్య వైద్య రంగాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక చట్టాల అమలుకి నాలుగు లేబర్ కోర్టులను రద్దు కై విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని తీవ్రం చేయాలని 10 పెట్రోలు డీజిల్ ధరలు గ్యాస్ నిత్యవసరాల సరుకులు పెంచిన వాటికి వ్యతిరేకంగా 11 ఆహార భద్రత కల్పించాలని స్టోర్ ద్వారా నిత్యవసరాల సరుకులు పంపిణీ చేయా లని 12 ఎన్నికలలో డబ్బు మద్యం పంపిణీ చేయు విధానాన్ని అరిక ట్టాలని అనంతపురం జిల్లా మహి ళా సమైక్య ప్రధాన కార్యదర్శురాలు పద్మావతిఅమ్మ,జిల్లా అధ్య క్షురాలు పార్వతమ్మ. తాడపత్రి టౌన్ కార్యదర్శి చిరంజీవి యాదవ్.తాడపత్రి టౌన్ మహిళా కార్యదర్శి సావిత్రమ్మ.రంగస్వామి.మహిళలు తదితరులు పాల్గొన్నారు



# హిందూ ఐక్య సంఘం ఆధ్వర్యములో మన గుడి - మన బాధ్యత ........

**చాగలమర్రి , జూన్ 06( ప్రజాజ్యోతి న్యూస్) ;** 500 ఏళ్ల నాటి శ్రీ తిరు వెంగళనాథ దేవాలయం కంపచెట్లతో ముళ్లపదలతో నిండిన చారిత్రాత్మక ఆలయం పరిసరాలు శుభ్రం చేసిన హిందూ ఐక్య సంఘం సభ్యులు. చాగలమర్రి,ఇడమడక పరిసర ప్రాంతాల్లోని శ్రీ తిరువెంగళ నాథ స్వామి వైష్ణవ పురాతన ఆలయం ముళ్ళ కంపలతో చెట్ల పొదలతో నిండిపోయి ఉండటంతో హిందూ ఐక్య సంఘం, ఎస్ఎస్ఎఫ్ , ఆర్ఎస్ఎస్ సభ్యుల పిలుపుమేరకు చాగలమర్రి, ఇడమడక, నగల్లపాడు గొడిగనూరు, తోడేళ్లపల్లి గ్రామాల ప్రజలు పెద్ద మొత్తంలో పాల్గొని స్వచ్ఛందంగా గుడి పరిసరాలను , ముళ్ళ కంపలను, పొదలను పరిశుభ్రం చేసి గుడికి సున్నం రంగులతో అలంకరించి పండితులు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా సహ కన్వీనర్ సల్లా నాగరాజు , రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు శివశంకర్ దేవాలయ కమిటీ సభ్యులు రమణ , ధర్మకర్తలు చక్రపాణి, జయదేవరెడ్డి, రవీంద్రారెడ్డి , దస్తగిరి , హిందూ సంఘం అధ్యక్షుల జెట్టి రమేష్ , గుత్తి నరసింహులు, వీరంరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, నరసింహారెడ్డి, ఓబులేసు, బాలదస్తగిరి , నవీన్ , పసుల ప్రసాద్ , విజయ్ పాల్గొన్నారు. జెసిబి మరియు డోజర్ ను సహాయంగా పంపించిన గొడిగనూరు ప్రతాపరెడ్డి, ఇడమడక మోహన్ , భోజన వసతులు మరియు రంగుల వసతులు చక్రపాణి, ఉల్లి ప్రసాద్, అశ్వర్థ నారాయణ కు , సోషల్ మీడియ ఇన్ఫ్లుయన్సర్ తెలుగు అబ్బాయ్ కాంత్ , దర్శన్ వల్లంకొండు , కార్యనిర్వహకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ దేవాలయ పరిశుభ్రత కార్యక్రమాన్ని చూసి కొంతమంది భక్తులు నీటి వసతి కొరకు బోరు , ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విరాళాలు ప్రకటించారు.



# యోగాంధ్ర కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి.. ఎంపీడీవో

**కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో**



**చాగలమర్రి , జూన్ 6( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** యోగేంద్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేద్దామని ఎంపీడీవో, ప్రత్యేక అధికారి తాహిర్ హుస్సేన్ మండల కార్యదర్శులను, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, శారీరక మానసిక శ్రేయస్సుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోగ వ్యాసానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు. యోగ పట్ల అవగాహన పెంపొందించి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చే లక్ష్యంతో జూన్ 7 నుంచి 21 వరకు యోగ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశం నందు అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా అభ్యాసకుల పేర్లు నమోదుపై ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది కి తగు సూచనలు ఇచ్చారు. 3875 నిరక్షరాశులను గుర్తించి వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 17 సచివాలయాలకు 11675 మంది శిక్షకులకు గాను 289 ట్రైనర్స్ తో ఈనెల 21 వరకు యోగాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య సూపర్వైజర్ మాధవ్, ఏవో రాజేంద్రప్రసాద్, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి, వెలుగు ఏపీఎం నాగమ్మ, రాజకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**ఈ నెల 9న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి : సీపీఎం నాయకులు**



**కూనవరం: జూన్ 6 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతుండటంతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఆవుల నాగమయ్య భవన్లో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన సీపీఎం మండల కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతూ ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్న సందర్భాల్లో కూడా దేశంలో ఇంధన ధరలు తగ్గకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొన్నారు. పెరిగిన ఇంధన ధరల ప్రభావం రవాణా రంగంపై తీవ్రంగా పడుతోందని, దీంతో నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు పెరిగి వాటి ధరలు కూడా అధికమవుతున్నాయని తెలిపారు. ఇంధన ధరల పెరుగుదల కారణంగా రైతులు, ఆటో డ్రైవర్లు, లారీ యజమానులు, చిన్న వ్యాపారులు, కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు పెరుగుతున్న ధరలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆదాయాలు పెరగకపోయినా, నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, గ్యాస్ సిలిండర్ ధరలు, ఇంధన ధరలు నిరంతరం పెరుగుతుండటంతో కుటుంబాలపై అదనపు భారం పడుతోందన్నారు. 5 రాష్ట్రాలలో ఎన్నికల అనంతరం అంచలంచెలుగా కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచిందని అన్నారు. .కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలపై పన్నుల భారం మోపడం సరైన విధానం కాదన్నారు. కృత్రిమ కొరత సృష్టించి ఇంధన ధరలను పెంచడం ద్వారా ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆరోపించారు. పెరుగుతున్న ధరలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు, రైతులు, కార్మికులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు మడకం నాగమణి, తెల్లం తమ్మయ్య, రామారావు, కర్నాటి శ్రీనివాసరావు, మడెం బాబురావు బొగ్గా సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కి భారీషాక్

## తెలుగుదేశం పార్టీలోకి 150.కుటుంబాలు చేరికలు.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్ శ్రీకాకుళం** పాతపట్నం నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్... తెలుగుదేశం పార్టీలోకి 150 కుటుంబాలు చేరికలు. కొరసవాడ గ్రామానికి చెందిన వై.సి.పి నాయకులు, కార్యకర్తలకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నాయకత్వంపై విశ్వాసంతో టీడీపీలో చేరామన్న నాయకులు. పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం మండలం కొరసవాడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. అమర శ్రావణి మాజీ ఉప సర్పంచ్, అమర రామ్మోహన్, మొర్రి రామకృష్ణ, పల్ల ఆదినారాయణ, పల్ల సరస్వతి, బతకల బాలాజీ, పల్ల బాబురావు యాదవ్, చెల్లిభోయినా తాతయ్య, తదితరుల సమక్షంలో సుమారు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఎంజీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎంజీఆర్ నాయకత్వంపై నమ్మకంతోనే తాము తెలుగుదేశం పార్టీలో చేరామని నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే ఎంజీఆర్ హామీ ఇచ్చారు. పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొరసవాడ గ్రామం నుంచి భారీ సంఖ్యలో కుటుంబాలు పార్టీలో చేరడం వల్ల తెలుగుదేశం పార్టీ బలం మరింత పెరిగిందని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయుకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** నేడు కడప జిల్లా పులివెందులలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణలో భాగంగా కడపకు విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ గారిని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ జిల్లా పరిషత్ హాలులో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవన్ కుమార్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ గారిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ గారు జిల్లాలో యువతకు సంబంధించిన అంశాలు, బీజేవైఎం కార్యకలాపాలు, రాబోయే కార్యక్రమాలపై మంత్రితో చర్చించారు. మంత్రి సత్య కుమార్ గారు యువ నాయకుల కృషిని అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి యువశక్తి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భాజపా నేతలు, కార్యకర్తలు, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బృస్లీ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు

**ముఖ్య అతిథిగా పామిడి ఎస్ఐ రాఘవేంద్రప్ప,శ్రీ చైతన్య స్కూల్ సీఈఓ సంతోష్ రెడ్డి**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణం నందుగల శ్రీ సత్య బ్రూస్ లీ తైక్వాండో అకాడమీ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పామిడి పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాఘవేంద్రప్ప మరియు శ్రీ చైతన్య స్కూల్ సీఈవో సంతోష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి,పిల్లలకు తైక్వాండో నేర్చుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలను తెలిపి అనంతరం తైక్వాండో క్రీడాకారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రలో విషాదం.

**సీలేరు నదిలో పడి యువకుడు మృతి**



**చింతూరు జూన్ 6 ప్రజసజ్యోతి** చింతూరు మండలంలోని కల్లేరు గ్రామ శివారులో సీలేరు నదిలో శనివారం స్నానానికి దిగి ఒక యువకుడు మృతి చెందాడు. చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ కథనం ప్రకారం ఏలూరు జిల్లా నిడమర్రు మండలం లో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్న సబ్బవరపు విజయానం దరావు (37), అతని తండ్రి కలిసి కుటుంబ స్నేహి తులతో కలిసి విహార యాత్రకు వచ్చి సీలేరు నదిలో స్నానానికి దిగి ప్రమా దవశాత్తు చనిపోయాడని తెలి పారు. మృతదేహానికి చింతూ రు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరు కూడా తెలియని ప్రదేశాల్లో నదిలో దిగి స్నానం చేయడం గాని, దిగటం చేయ వద్దని నదిలో ప్రవాహం లోతు తెలియక మునిగి పోయి ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలియజేశారు.

# నిరాశ్రయులకు అండగా నిలిచిన సేవా కార్యక్రమం

**- నిత్యవసర సరుకులు, మజ్జిగ పంపిణీ**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా పెండ్లిమర్రి మండలం మిట్టమీద పల్లె గ్రామానికి చెందిన టంగుటూరు సుభాన్ చొరవతో, షాజిద్ రెండో పుట్టినరోజు వేడుకలు మానవతా సేవగా మారాయి. బద్వేల్ పట్టణం తెలుగు గంగా కాలనీలోని నిరాశ్రయుల వసతి గృహంలో చాన్ బాషా, అబ్దుల్ రహీం, సుహైల్ అహ్మద్ సమక్షంలో నిత్యవసర సరుకులు, మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. సుభాన్, రమీజా దంపతుల కుమారుడు షాజిద్ పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. పుట్టినరోజు సంబరాలను వ్యక్తిగతంగా జరుపుకోకుండా, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం ద్వారా వేడుకకు అర్థం చేకూర్చారని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు చిన్నారి షాజిద్‌కు ఆశీర్వాదాలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజులను జరుపుకోవడం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని నిర్వాహకులు పిడతల రవి తెలిపారు.

## పదోన్నతి పై సర్వేయర్ బదిలీ ఘన సత్కారం



**తాళ్లపూడి, జూన్ 6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండల సర్వేయర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న పి.సత్యనారాయణ పదోన్నతిపై కొవ్వూరు స్పెషల్ యూనిట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే గా బదిలీ కావడంతో శనివారం తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఇప్పటివరకు సర్వే విభాగంలో వారు అందించిన సేవలను కొనియాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ రైతు విభాగ జాయింట్ సెక్రెటరీగా పెదిరెడ్ల సురేష్

**--దాడిశెట్టి రాజా ఆశీస్సులతో నియమాక ఉత్తర్వులు**



**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్రెడ్డి ఆదేశాల మేరకు,కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు,మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆశీస్సులతో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ జాయింట్ సెక్రెటరీగా పెదిరెడ్ల సురేష్ నియమితులయ్యారు. తొండంగి సర్పంచ్‌గా ఉత్తమ సేవలు అందించిన అనుభవం ఉన్న పెదిరెడ్ల సురేష్, రైతుల సమస్యలపై నిరంతరం పనిచేస్తూ గుర్తింపు పొందారు.పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన నేపథ్యంలోనే ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు సమాచారం.ఈ సందర్భంగా పెదిరెడ్ల సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన వైసీపీ అధినేత జగన్‌మోహన్రెడ్డికి అలాగే జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజాకి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం,రైతుల సంక్షేమం కోసం పూర్తిస్థాయిలో కష్టపడతానని,రైతుల సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో మరింత బలంగా పని చేస్తూ,పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని పెదిరెడ్ల సురేష్ అన్నారు.

## పైప్‌లైన్ లీకేజీతో వృథాగా తాగునీరు...!



**హోళగుంద, జూన్ 06, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని ఎల్ఎల్సీ కాలువ వద్ద బళ్లారి రోడ్డు బ్రిడ్జి వద్ద గ్రామంలో నీటి సరఫరాకై ఏర్పాటుచేసిన తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవ్వడంతో మంచినీరు వృథాగా రోడ్డు పాలు అవుతోంది. గతంలో కూడా ఈ ప్రాంతంలో పలుమార్లు పైప్‌లైన్ లీకైందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు అప్పట్లో స్పందించి పలుమార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ, పైప్‌లైన్ పూర్తిగా పాడైపోవడంతో ఆ పనులు నిలవడం లేదు. మరమ్మతులు చేసిన కొద్దిరోజులకే మళ్లీ అదే చోట లీకేజీలు ఏర్పడి నీరు వృథాగా పారుతోంది. ఒకవైపు గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన పరిస్థితి ఉండగా, ఇలా శుద్ధి చేసిన తాగునీరు వృథా కావడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాత పైప్‌లైన్‌కు ప్యాచ్ వర్కులు చేయడం వల్ల ఖర్చు తప్ప నీటి వృథాను అరికట్టలేకపోతున్నారు. అధికారులు స్పందించి ఇక్కడ పాత పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందనీ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.సంబంధిత అధికారులు ఇప్పుడైనా స్పందించి,తాత్కాలిక పనుల కు స్వస్తి చెప్పి,కొత్త పైప్‌లైన్ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ కార్యాలయంలో ఘనంగా చంద్ర రాజేశ్వరరావు112వ జయంతి



**గుంతకల్లు జూన్ 6 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు సీపీఐ కార్యాలయంలో శనివారం చంద్ర రాజేశ్వరరావు112 వ జయంతి ఘనంగా నిర్వహించారు. సీపీఐ పట్టణ పార్టీ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోవిందు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మహేష్ మరియు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చంద్రా రాజేశ్వర రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవిందు, వీరభద్ర స్వామి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర సమరయోధుడు రాజేశ్వరరావు విద్యాభ్యాసంలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులయ్యారని గుర్తు చేశారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా బెనారస్ విశ్వ విద్యాలయంలో కమ్యూనిస్టు సెల్ ఏర్పాటుకు నాంది పలికారని చెప్పారు. మెడిసిన్ విద్యను వదిలి, విప్లవ బాట పట్టారని, పోరాడి పేదలకు భూములు పంచారని పేర్కొన్నారు. గల్లీ నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగి, లెనిన్ అవార్డు పొందారని అన్నారు. ఆయన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 25 ఏండ్లు పని చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శిలు సురేష్ , ఈశ్వరయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పీసీ కుల్లాయప్ప, సీపీఐ కమిటీ సభ్యులు దేవేంద్ర, దాసరి శ్రీనివాసులు, ప్రజానాట్య మండలి మండల అధ్యక్షుడు ప్రసాద్, హమాలీలు గురు స్వామి, కేశవ, కసాపురం నాగరాజు, ఏఐవైఎఫ్ నాయకులు నందు, బబ్బి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**నీట్ పేపర్ లీకేజీ పై సమగ్రమైన విచారణ జరిపి నేరస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి**

**ఎన్,టి,ఏ ను రద్దు చేయాలి: ఎస్ఎఫ్ఐ**

**గుంతపల్లి జూన్ 6 (ప్రజా జ్యోతి):** నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ పేపర్ లీకేజీ పై సమగ్రమైన విచారణ జరిపి నేరస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి, ఎన్,టి,ఏ ను రద్దు చేయాలి శనివారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలో కి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యాపారం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని దేశవ్యాప్తంగా అనేకమైనటువంటి ప్రముఖ పరీక్షలు సందర్భంగా పేపర్ లీకేజీ వ్యవహారం ప్రారంభిస్తుంది ఇప్పటికే దేశవ్యాప్తంగా గత పది సంవత్సరాల కాలంలో 29 పరీక్ష పేపర్లు లీక్ కావడం జరిగింది. 48 పరీక్షలు రీ ఎగ్జామ్స్ నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినటు వంటి నీట్ పరీక్ష 23 లక్షల మంది విద్యార్థులు రాస్తే చివరికి పరీక్ష లీకేజ్ అయిందని పరీక్ష రద్దు చేయడం జరిగింది. దీని కారణంగా దేశవ్యాప్తంగా 8 మంది విద్యార్థులు ఆహాత్మకు పాల్పడడం జరిగింది. దానితో పాటు దేశంలో 23 లక్షల మంది విద్యార్థులు నష్టపోవడం జరిగింది. గతంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్, టి,ఏ) అనేకమార్లు పేపర్ లీక్ చేస్తున్నప్పటికీ దీని వెనకాల అనేకమంది కేంద్ర మంత్రులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ఉన్నప్పటికీ దీనిపై సమగ్రమైన విచారణ జరపడం గాని లేదా చర్యలు తీసుకోవడంలో కానీ కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం కావడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష లీకేజ్ పై సమగ్ర మైన విచారణ చేసి దోషులపై కఠినమైన చర్యలు తీసుకోవా లి, అదేవిధంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి భారతదేశ విద్య రంగా వ్యవస్థను




కాపాడాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాజ్యాంగం లో ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర ప్రభుత్వం గుత్తాధిపత్యం చాలా ఇస్తూ విద్యావ్యవస్థను రోజురోజుకు తీవ్రంగా నష్టం చేస్తూ రాష్ట్రాల హక్కులు కాలు రాస్తుంది దీనికి ప్రత్యేక నిదర్శనం ఉమ్మడి జాబితాలో ఉండాల్సి నటువంటి నీటి పరీక్షను రాష్ట్రానికి ఎటువంటి సంబంధం లేకుండా పూర్తిగా కేంద్రం నిర్వహిస్తుంది ఈ విధంగా కాకుండా ఏ రాష్ట్రా నికి ఆ రాష్ట్రంగా నీటి పరీక్ష నిర్వహించుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి రాష్ట్రాల హక్కులు కాపాడా లని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా గతం లో సీబీఎస్ఈ పరీక్ష పేపర్ల పరిశీలన విషయంలో అనేక అవినీతి అక్రమాలు జరిగినప్పటికీ ఈ అంశంపై సమగ్ర మైన దర్యాప్తు సీబీఐకు అప్పజెప్పడంలో కేంద్ర ప్రభు త్వం వెనుక వేస్తుంది దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి అదే విధంగా దేశంలో ప్రముఖమైనటువంటి అనేక సెంట్రల్ యూనివర్సిటీలో చదువు చదువుతున్న వారు దేశంలో అనేక విభాగాల్లో ముందడుగులో ఉన్నారు అలాంటి సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించేటువంటి సి యు ఈ టి యూజీ టెస్టు పరీక్ష మూడు రోజులు ఉంద న్న సమయంలో పరీక్ష రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన ఇవ్వడం జరిగింది. ఇది కేవలం సెంట్రల్ యూనివర్సి టీలో కేంద్ర విద్యా శాఖ మంత్రి లాబింగ్ వ్యవహారాల నిర్వహించు కోవడం కోసం వారి అవినీతి అక్రమాలు జోబులు నింపుకోవడం కోసం సి యు టి యు యూజీ పరీక్షను రద్దు చేయడం జరిగింది. వెంటనే సి యు ఈ టి యూజీ ఎంట్రన్స్ టెస్టు నిర్వహించాలని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు జాక్, విజయ్, చందు, మణికంఠ, లోకేష్, మురళి, సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఇంచార్జ్ దొరఆధ్వర్యంలో భారీ సంఖ్యలో టి.డి.పిలోకి చేరిన గుమ్మ కోట పంచాయితీ వై.సీ.పీ పార్టీ కుటుంబాలు





**చేరికలతో బెంబేలు పడుతున్న వై.సి.పి పార్టీ.**

**అనంతగిరి మండలం. జూన్ 6. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బాధ్యతలు దొర చేపట్టిన నాటినుండి నేటి వరకు చేరికల ప్రక్రియ కొనసాగుతూనే వస్తుంది పార్టీ మీద ఉన్న అభిమానం దొర నాయకత్వ లక్షణాలు నచ్చి. మెచ్చి తండోపతండాలుగా చేరికలు జరుగుతుండడం విశేషం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మకోట పంచాయతీ. గుమ్మ కోట గ్రామం గిరిజన వ్యవసాయరైతులకు నాలుగు లక్షల రూపాయలు నిధులతో నిర్మాణం చేపట్టేందుకు వ్యవసాయ డ్యాం మంజూరు కాగా చెక్ డాంశంకుస్థాపన నిమిత్తం శనివారం నాడు అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శివేరి దోన్నుదొర గ్రామాన్ని సందర్శించి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలు గ్రామాలు పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గుమ్మ కోట పంచాయితీ పరిధి గిరిజన గ్రామాల వైయస్సార్ పార్టీకి చెందిన 60.కుటుంబాలు దొర ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువాళ్ళ వేసుకొని పార్టీలోకి చేరారు. వైసిపి పార్టీకి చెందిన కుటుంబాలు భారీ సంఖ్యలో చేరడంతో తెలుగుదేశం పార్టీకి రోజు రోజుకు నూతన ఉత్తేజం ఏర్పడుతుంది. వైసిపి పార్టీకి కంచుకోటగా ఉన్న గుమ్మకోట పంచాయతీ నేడు తెలుగుదేశం పార్టీ కంచుకోట వెలుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ఉపాధ్యక్షుడు భీమరాజు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బాబి. బిడ్డ మహేష్. మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భీమవరపు గంగులు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శివ. యూత్ అధ్యక్షుడు శ్యామ్. పంచాయతీ అధ్యక్షుడు సోములు మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ పనితీరు ఎస్ ఐ ఆర్ లపై అవగాహన కార్యక్రమం






**తేదీ 06. 06.2026 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** శనివారం ఉదయం 10 గంటలకు నెల్లూరు టౌన్ హాల్ లో ఎన్నికల ఎన్నికల కమిషన్ పనితీరు ఎస్ ఐ ఆర్ లపై అవగాహన కార్యక్రమం జరిగింది కార్యక్రమాన్ని జాషువా గారు రాజ్యాంగ పీఠిక పఠనంతో ప్రారంభించగా గేయం అబ్దుసుబహన్ గారు అధ్యక్షత వహించారు. తన అధ్యక్ష ఉపన్యాసంలో ఆంధ్ర రాష్ట్రానికి ఉన్న గొప్ప వారసత్వ సంపదను చార్ట్ ద్వారా తెలియపరచి ఈ వారసత్వాన్ని ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా బిజెపి ధ్వంసం చేయదలిచిందని దానిని సమాజం రక్షించుకోవాలని వివరించారు. తదుపరి పరకాల ప్రభాకర్ గారు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బీహార్ నుంచి బెంగాల్ వరకు జరిగిన ఓట్ల తొలగింపు అందుకు ఎన్నికల కమిషన్ పనితీరు కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వం సుప్రీంకోర్టు పక్షపాతాలను సవివరంగా వివరించారు. మేలుకు ఆంధ్రప్రదేశ్ కో కన్వీనర్ రమేష్ పట్నాయక్ గారు మేలుకో ఆంధ్రప్రదేశ్ 2024 ఎన్నికలకు ముందు నుంచి ఇప్పటివరకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు పరిరక్షణ రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన మడమ తిప్పని కృషిని సబికులకు వివరించారు. మధ్యాహ్నం నుంచి ప్రత్యేకంగా 2002తో ఓటర్లను మ్యాచ్ చేసే ప్రక్రియను పిపిటి ద్వారా సవివరంగా ఆచరణాత్మకంగా తెలంగాణ నుంచి విచ్చేసిన మసూద్ ఖాన్ గారు వివరించారు. వారికి సహాయకులుగా నెల్లూరు యువకులు సమీవుద్దీన్ సాఖిబ్ గార్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమ విజయానికి పూర్తి సహకారం అందించిన హసన్ బెగ్ ×ఖమీా పార్టీ స్టేట్ మీడియా ఇంచార్జ్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నెల్లూరు నాయకులు జిల్లాని భాష, ఓపిడిఆర్ సుబ్బారెడ్డి , రవీందర్ రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ సంఘాల నాయకులు , జమాత్ ఇస్తామిన్ స్థానిక అధ్యక్షులు జనాబ్ నవీన్ గారు,రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు శ్రీ ప్రసాద్ గార్లకు సభాధ్యక్షులు సుభాన్ గారు పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరిచారు.

# తిరుమాలిలో ఘనంగా 15వ రాష్ట్రస్థాయి సాంప్రదాయ ఎడ్లబండ్ల పరుగు పోటీలు

-- నేరేళ్లమ్మ జాతర సందర్భంగా ఉత్సాహంగా నిర్వహణ

-- బహుమతులు అందజేసిన డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

-- రైతులను ప్రోత్సహించడమే లక్ష్యమని సూతి ప్రభాకర్, చందువోలు రాజా వెల్లడి





**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో శ్రీ నేరేళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా 15వ రాష్ట్రస్థాయి సాంప్రదాయ ఎడ్లబండ్ల పరుగు పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైతులు, ఎడ్లబండి యజమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో మొత్తం 34 ఎడ్లబండ్లు పాల్గొన్నాయి. సీనియర్ విభాగంలో 7 ఎడ్లబండ్లు, జూనియర్ విభాగంలో 27 ఎడ్లబండ్లు పోటీపడ్డాయి. సీనియర్ విభాగంలో గుమ్ములేరు గ్రామానికి చెందిన కీర స్తుతి చౌదరి ఎడ్లు ప్రథమ బహుమతి సాధించగా, అనకాపల్లికి చెందిన సిద్ధి వినాయక, వల్లపూడి గ్రామానికి చెందిన శ్రీ సిద్ధి వినాయక ఎడ్లబండ్లు ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నాయి. జూనియర్ విభాగంలో తిరుమాలి గ్రామానికి చెందిన మాగాపు రాంబాబు ఎడ్లు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మండపేట, గుమ్ములేరు ప్రాంతాలకు చెందిన ఎడ్లబండ్లు ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నాయి. విజేతలకు డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) తదితర అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. పోటీలకు సిద్ధా నానాజీ, యనమల కృష్ణ, కె. కోటేశ్వరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సూతి బాబులు, చందువోలు రాజా మాట్లాడుతూ నేరేళ్లమ్మ జాతరలో భాగంగా గత 15 ఏళ్లుగా ఎడ్లబండి పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ సంప్రదాయాలను కాపాడటంతో పాటు రైతులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పోటీలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. పాల్గొన్న ప్రతి పోటీదారుడికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సూతి బూరయ్య, పసల సూరిబాబు ఓలేటి చంటిబాబు,వరుపుల సాయికిరణ్ ,కోరుకొండ నూకరాజు, కానూరి రాంబాబు,కోలా వీరబాబు, మాగాపు వీరబాబు,ఊర నాని, చిక్కాల లక్ష్మణరావు, బుద్ధ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం అలవర్చుకోవాలి : చైర్మన్ ప్రసాద్





**ఉపయోగకరంగా వేసవి శిక్షణ తరగతులు**

**పోడూరు శాఖ గ్రంధాలయంలో బహుమతి ప్రధానోత్సవం**

**పోడూరు, (ప్రజా జ్యోతి), - జూన్ -06 :** ప్రభుత్వం వేసవి సెలవులను వృధా చేయకుండా వేసవి శిక్షణ తరగతుల ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపయోగకరంగా వేసవి తరగతులు నిర్వహించడం జరిగిందని పోడూరు శాఖ గ్రంధాలయ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు చిలుకూరి ప్రసాద్ అన్నారు. శనివారం పోడూరు శాఖా గ్రంధాల్లో వేసవి శిక్షణ తరగతులు కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ పాలకురాలు కె.పార్వతి అధ్యక్షతన కూటమి నాయకులు బాలబాలికలకు బహుమతులు చేశారు. ఈ సంద ర్భంగా మాజీ సర్పంచ్ రుద్రరాజు సుజాత, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులు, జనసేన మండల ఉపాధ్యక్షులు తోలేటి వేణు, బిజెపి గ్రామ అధ్యక్షుడు గుత్తుల వెంకటేశ్వర్లు, జనసేన గ్రామ అధ్యక్షులు బొక్క గణపతి, గ్రామ బిజెపి నాయకులు రుద్రరాజు సురేష్ రాజు, మహిళలు తదితరులు మాట్లాడుతూ విద్యతోపాటు నైపుణ్యం పిల్లలు అలవర్చు కోవాలన్నారు. విద్యాభివృద్ధికి పుస్తక పఠనం అవసరమని గ్రంథాలయాలు అందుకు ఉపకరిస్తాయి అన్నారు. విద్యార్థులు శిక్షణా తరగతులకే పరిమితం కాకుండా గ్రంథాల యాలను వినియోగించుకోవాలన్నారు. బహుమతులు స్వీకరిం చిన బాలబాలికలు పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి : పితాని వెంకట్

**అత్యంత వైభవంగా ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకారం మహోత్సవం**

**చైర్మన్ నరేందర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులకు ఘన సత్కారం**

**నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులు, ధర్మకర్త మండలి సభ్యులకు శుభాకాంక్షలు**



**పోడూరు, (ప్రజాజ్యోతి), - జూన్ -06 :** కవిటం సోమేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట, అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. పోడూరు మండలం కవిటంలో శనివారం శ్రీ సోమేశ్వరస్వామి ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకారం మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గుడిమెట్ల నరేంద్రరెడ్డి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గుడిమెట్ల నరేంద్రరెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను నిర్వహించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు సభాముఖంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు కర్రి శ్రీనివాసరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దశిక రామమోహన్ రావు, సీనియర్ నాయకులు సిర్రా బాలాజీ, నియోజవర్గ లీగల్ సెల్ నాయకులు మేడపాటి సుబ్రహ్మణ్యేశ్వర గంగాధర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బండి సత్యనారాయణ, అరుణ్ కుమారి శివన్నారాయణ, బొక్క శ్రీను, మార్టేరు శ్రీ కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ తేతలి రాజారెడ్డి, కర్రి హరిభాస్కర్ రెడ్డి, మేడపాటి సోమేశ్వర రెడ్డి, మండా త్రినాథ్ రెడ్డి, కుడిపూడి రామ పండు, గుడిమెట్ల ఉదయ రెడ్డి, మేడపాటి వెంకట కుమార్ రెడ్డి, ద్వారంపూడి ప్రసాద్ రెడ్డి, సిర్రా రామకృష్ణ, గ్రామ పెద్దలు, కూటమి పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేపట్టిన అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 6 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి లో శనివారం నాడు అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కొండారెడ్డి మాట్లాడుతూ తనిఖీల్లో హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించామన్నారు.తనిఖీల సందర్భంగా ఎస్ఐ కొండారెడ్డి వాహనదారులకు కీలక సూచనలు చేశారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ఇతర ప్రయాణికులకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్‌లో మాట్లాడటం, మద్యం సేవించి వాహనం నడపడం చేయరాదని ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీలలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి బూత్‌లో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి: పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని ఆ పార్టీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు పిలుపునిచ్చారు. శనివారం గొల్లప్రోలు పట్టణ బీజేపీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో 'ఆత్మనిర్భర్ మండల కార్యవర్గ సమావేశం' నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణ ఇన్‌చార్జ్ బుర్రి మురళీధరరావు హాజరయ్యారు. జిల్లా నాయకులు కర్రి సత్యనారాయణ, మలిరెడ్డి నారాయణరావు కూడా పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలన్నారు. ముఖ్యంగా బూత్ స్థాయి ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, ఏవైనా తప్పులుంటే సరిదిద్దే దిశగా పని చేయాలని సూచించారు. బూత్ లెవెల్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తూ ఓట్లను క్రమబద్ధీకరించాలని, తద్వారా ప్రతి బూత్‌లోనూ బీజేపీ జెండా ఎగరవేసేలా ముందుకు సాగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు వియ్యపు రాములు, తంగెళ్ళ బాబురావు, చీపూరి భాస్కరరావు, కొత్తెం నాగేశ్వరరావు, బోడకుర్తి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


# కూటమి నాయకుల సమక్షంలోగుమ్మ కోట చెక్ డ్యామ్ శంకుస్థాపన చేపట్టిన అరకు నియోజకవర్గం

ఇంచార్జ్.ఏ.పీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దోన్ను దొర.



**అనంతగిరి మండలం. జూన్ 6. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట పంచాయితీ. గుమ్మకోట గ్రామానికి ప్రభుత్వం నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసిన వ్యవసాయ చెక్ డ్యామ్ ను శనివారం నాడు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్చార్జి. మరియు ఏ.పీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీఠ వేస్తూ గిరిజన గ్రామాల వ్యవసాయ రైతుల ఆదుకునే భాగంలో చెక్ డ్యాములు మంజూరు చేయడం జరుగుతుందని దొర అన్నారు. గత వైయస్ఆర్ ప్రభుత్వంలో చెక్ డాముల మంజూరు జాడే కనిపించలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనంతగిరి మండలంలో లక్షలాది రూపాయల నిధులతో చెక్ డాములు మంజూరు కాగా నిర్మాణాలు కూడా జరిగాయని గుర్తు చేశారు. దొర వెంట స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ అధ్యక్షులు సుబ్బారావు. భీమరాజు. మండల క్లస్టర్ ఇన్చార్జిలు పాంగి బాబి. బిడ్డ మహేష్. మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగులు. యూత్ అధ్యక్షుడు శ్యామ్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు శివ. గ్రామ కమిటీ అధ్యక్షులు సన్నీ బాబు. కన్నయ్య. నాగేశ్వరరావు. సునీత. పల్లి సింహాచలం. మాజీ ఎం.పీటీ.సీ కొండమ్మ. నాయకులు ఈశ్వరరావు. యూనిట్ ఇన్చార్జీలు సన్యాసి.సోములు దేవుడు.పూజారి సోములు. కొర్ర సోము పంచాలి రాము. సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# "వెన్నుపోటు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి...



**వైఎస్ఆర్సిపి స్టేట్ మైనారిటీ సెల్ జాయింట్ సెక్రెటరీ బి.మాబుసాహెబ్**

**కౌతాళం, జూన్ 06 ప్రజా జ్యోతి** 2019 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన జగనన్న మేనిఫెస్టో ఇచ్చిన ప్రతి హామీని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి కుటుంబానికి అందించడం జరిగింది.దీన్ని గమనించిన చంద్రబాబు 2024 సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగనన్న గెలిస్తే మన పార్టీకి పుట్టగతులు ఉండవన్న ఉద్దేశంతో ఆయన గారు ఆలోచించి 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎలాగైనా అధికారాన్ని దక్కించుకోవాలన్న దుర్బుద్ధితో హామలకు నోచుకోని హామీలను ప్రకటించి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని బి. మాబుసాహెబ్ ఎద్దేవా చేశారు.రాష్ట్రంలోని వాలంటీర్లకు నెలకు పదివేల రూపాయలు వేతనం ఇస్తానని చెప్పి వాలంటీర్లలకు వెన్నుపోటు పడవటం వాస్తవం కాదా, అలాగే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిన కాలయాపన చేస్తూ కొత్త పెన్షన్లు ఇవ్వకుండా వృద్ధులకు, వికలాంగులకు వితంతువులకు వెన్నుపోటు పొడవడం లేదా అని ప్రశ్నించారు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగ భృతి 3000 ఇవ్వకుండా వెన్నుపోటు పొడవలేదా,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకి కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు ఇస్తానని ఆడపడుచులకు వెన్నుపోటు పొడవలేదా,అలాగే మైనార్టీలకు దుల్హన్ పథకం మరియు చంద్రన్న పెళ్లి కానుక పేరుతో లక్ష రూపాయలు ఇస్తానని పేదలను మోసం చేయలేదా అంతెందుకు మన మండల కేంద్రం కౌతాళంలో ప్రకటించిన వందపడకల ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పిన హామికే రెండు సంవత్సరాలు అయినా అతిగతి లేదు అని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాల పేర్లు చెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వెన్నుపోటు పొడిచారని బి.మాబుసాబ్ పేర్కొన్నారు.

# 'కేత్ బచావో అభియాన్' నల్లపురెడ్డిపల్లె, వల్లూరు మండలం





కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు, కడప ఆధ్వర్యంలో 'కేత్ బచావో అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. డి బి టి బయోటెక్ కిసాన్ హబ్ ద్వారా రైతులకు జీవన ఎరువుల పంపిణీ చేశారు.

**ముఖ్య వక్తల సూచనలు:**

ఎ.వి. నరసింహ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు, కమలాపురం డివిజన్:

విచక్షణారహిత ఎరువుల వాడకం వల్ల భూకాలుష్యం జరుగుతుంది. నేల చౌడుబారి ఉత్పాదక శక్తి తగ్గి, పంట ఖర్చు పెరుగుతుంది. కాంప్లెక్స్ ఎరువులు ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. యూరియాను సిఫారసు చేసిన దశల్లోనే వేయాలి.

కిరణ్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి:

ప్రస్తుత ఎరువుల కొరత, ప్రభుత్వం అందజేయనున్న ఎరువుల గురించి, వివిధ ప్రభుత్వ పథకాలు, ఏపీ ఏఐఎంఎస్ యాప్ వినియోగంపై రైతులకు వివరించారు.

**డా. టీ. మహేష్ బాబు,**
**శాస్త్రవేత్త, విస్తరణ విభాగం, కె వి కె ఊటుకూరు:**

రసాయన ఎరువులు విచక్షణ లేకుండా వాడితే భూసమతుల్యత దెబ్బతిని పంట ఉత్పాదకత తగ్గుతుంది. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంలో జీవన ఎరువుల వాడకంతో తక్కువ ఖర్చుతో భూమిని సారవంతం చేయవచ్చు.

**డా. కె. సునీల్ కుమార్, ప్రధాన శాస్త్రవేత్త, ఎ ఆర్ ఎస్:**

వరి, కంది, మినుము పంటల్లో సూక్ష్మపోషక లోపాలు, విత్తన శుద్ధి అవసరంపై అవగాహన కల్పించారు. జీవన ఎరువులు పొడి/ద్రవ రూపంలో లభిస్తాయి. వీటిని విత్తనశుద్ధి, సేంద్రియ ఎరువులతో కలిపి, మొక్కలపై పిచికారీ లేదా డ్రిప్ ద్వారా వాడవచ్చు. పంటల వారీగా మోతాదు, వాడే విధానం, జాగ్రత్తల గురించి వివరించారు. పచ్చిరొట్ట ఎరువులు, పచ్చి ఆకుల ఎరువులు, పి ఎమ్ డి ఎస్ కిట్లపై కూడా అవగాహన ఇచ్చారు.

**పద్మజ, వ్యవసాయ అధికారి, జిల్లా వనరుల కేంద్రం, కడప**

భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని సూచించారు. మట్టి నమూనా సేకరణ పద్ధతులు, విశ్లేషణ పత్రంలోని అంశాలను క్లుప్తంగా వివరించారు.

**పాల్గొన్నవారు:**

ఆర్. గిరీష్ కుమార్, యువ నిపుణులు, సింధుజ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు మరియు 30 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

**ముగింపు:**

జీవన ఎరువులతో భూమిని కాపాడుకుంటూ, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించాలని రైతులకు కె వి కె శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు.

**– కె వి కె ఊటుకూరు**

# బాలికల భవిష్యత్తు కోసం కిషోరి వికాసం



**నందవరం జూన్ 06 (ప్రజాజ్యోతి):** మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే1 నుంచి జూన్ 9వ తేదీ వరకు కిషోరి బాలికలకు వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతున్నాయి. అందులో భాగంగా నందవరం మండలం హాలహార్వి గ్రామం అంగన్వాడి కేంద్రం – 4 లో కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అయితే 11వ రోజు భాగంగా పొగాకు,మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా సోషియల్ వర్కర్ యన్ నరసింహులు మాట్లాడుతూ యువత ముఖ్యంగా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఇలాంటి నిషేధిత మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల తమ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. ఈ మాదక ద్రవ్యాల మత్తులో జీవితాలు పాడు చేసుకోవద్దని ప్రస్తుతం గంజాయి,బ్రౌన్ షుగర్,హీరయన్, కోకోయిన్ తదితర మాదకద్రవాలకు బానిసలై కొంతమంది యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఇలాంటి మాదక ద్రవ్యాలకు బానిసలై నిరంతరము వాటిని వాడే కొద్ది శరీరంలోని ఇతర వ్యవస్థల పైన దుష్ప్రభావాలు చూపుతాయి. మరియు శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె,మెదుడు లివర్,ఊపిరితిత్తులు వాటి పనితీరును మందగిచ్చేటట్లు చేసి చివరకు చనిపోయే వరకుదారితీస్తాయన్నారు. ఆశా కార్యకర్త లలిత మాట్లాడుతూ కిశోర బాలికలు వ్యక్తిగత ఆరోగ్యం మరియు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు ఎదుగుదలకు అనుగుణంగా నిత్యజీవితంలో మంచి పౌష్టిక ఆహారము మరియు సమతుల్య ఆహారము తీసుకోవడం వల్ల రక్తహీనతకు దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి లక్ష్మీదేవి,ఏ జయంతి,బి లలిత మరియు ఆశ కార్యకర్త పి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు 'నవచేతన' అండ





**ఎటపాకలో అంగన్‌వాడీ కార్యకర్తలకు మండల స్థాయి శిక్షణ**

**ఏఐ ఆధారిత యాప్‌తో ఎదుగుదల లోపాల గుర్తింపు**

**ఎటపాక, జూన్ 06 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'నవచేతన' యాప్ ద్వారా ఆరేళ్ల లోపు చిన్నారుల్లో ఎదుగుదల లోపాలను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించవచ్చని ఎటపాక ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ అరుణ తెలిపారు. శనివారం ఎటపాక కేజీబీవీ ప్రాంగణంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బందికి మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో రూపొందించిన 'నవచేతన' యాప్ వినియోగం, ఈసీడీ (ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్) స్క్రీనింగ్ విధానాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ అరుణ మాట్లాడుతూ, చిన్నారుల్లో తలెత్తే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడంలో 'నవచేతన' యాప్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా 4-డిలుగా పేర్కొనే పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, వ్యాధులు, ఎదుగుదల ఆలస్యం వంటి సమస్యలను ఆరోగ్య శాఖ సమన్వయంతో ఈసీడీ స్క్రీనింగ్ ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించవచ్చని వివరించారు. చిన్నారుల మేధోవికాసంలో తొలి ఆరేళ్లు అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు. పిల్లల మెదడు ఎదుగుదలలో మొదటి మూడు సంవత్సరాల్లో సుమారు 80 శాతం, ఆరేళ్ల వయస్సు నాటికి 90 శాతం వరకు అభివృద్ధి పూర్తవుతుందని తెలిపారు. అందుకే అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన నాణ్యమైన ప్రాథమిక విద్య అందించడంతో పాటు 'నవచేతన' యాప్ ద్వారా నిరంతర స్క్రీనింగ్ నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో గృహ సందర్శనలు నిర్వహిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పర్యవేక్షణా సిబ్బంది పి. పావని, కె. రాధ, లక్ష్మీపురం పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈఓ శ్రీనివాసమూర్తి ఫెసిలిటేటర్లుగా వ్యవహరించి పలు సూచనలు చేశారు. మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం

**సమావేశంలో పాల్గొన్న కళ్యాణదుర్గం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు దాదు**







**కంబదూరు జూన్ 6: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**అమరావతి తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర మైనార్టీ విభాగం సమావేశంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కంబదూరు మండల కేంద్రానికి చెందిన దాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో పార్టీ బలోపేతం, మైనార్టీ వర్గాల అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సూచించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని దాదు పేర్కొన్నారు. మైనార్టీ వర్గాల సమస్యలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి మైనార్టీ నాయకులు మరియు పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన నుండి వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అమెరికా పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా కాకినాడ జిల్లా ఎంపీపీ సమాఖ్య అధ్యక్షులు,ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి), రౌతులపూడి ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు,.విదేశీ పర్యటనను పూర్తి చేసుకొని వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఏలేశ్వరం మండల వైస్ ఎంపీపీచ చిక్కాల రాజలక్ష్మి లక్ష్మణరావు,ఎంపిటిసి సభ్యులు కొప్పుల బాబ్జి,యిజనగిరి శివ ప్రసాద్,బుద్ధ ఈశ్వరరావు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు..

# బేతంచెర్లలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ముమ్మరం

**వ్యర్థాల వర్గీకరణపై ప్రత్యేక అవగాహన సదస్సు**



**బేతంచెర్ల :జూన్ 6(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు బేతంచెర్ల నగర పంచాయతీలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మూడవ వారంలో "వ్యర్థాల వర్గీకరణ మరియు మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల పరిశుభ్రత" అంశంపై హనుమాన్ నగర్ రోడ్డులో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. హరి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా తప్పనిసరిగా వేరు చేయాలని సూచించారు. తడి చెత్తను మున్సిపల్ వాహనాలకు అందించకుండా ఇంటి ప్రాంగణాల్లోనే శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణానికి హానికరమైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని, నిబంధనల ప్రకారం వేరు చేసిన పొడి చెత్తను మాత్రమే ఇకపై మున్సిపల్ వాహనాలు సేకరిస్తాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టళ్లు, ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, అపార్ట్‌మెంట్ల నిర్వాహకులు చెత్త వర్గీకరణను బాధ్యతగా చేపట్టాలని సూచించారు. 'స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్' లక్ష్య సాధనలో భాగంగా బేతంచెర్లను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ చెత్త వర్గీకరణపై పూర్తి అవగాహన కలిగి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్, మేస్త్రీలు, పారిశుద్ధ్య కార్మికులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట



**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎండ తీవ్రతలోనూ ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక రక్షణ కిట్లను ఆయన పంపిణీ చేశారు. కిట్లలో రౌండ్ హ్యాట్, కూలింగ్ గ్లాసెస్, మాస్కులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఎండ, దుమ్ము, కాలుష్య పరిస్థితుల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఇవి ఉపయోగపడతాయని ఎస్పీ పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో రోడ్డు ప్రమాదాలను 20 శాతం తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. శిరోరక్ష, ప్రాణరక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని, హెల్మెట్ ధారణపై అవగాహన పెంచాలని ఆదేశించారు. పోలీసులు ఉన్నారనే భయంతో కాకుండా తమ భద్రత కోసమే హెల్మెట్ ధరించే సంస్కృతి పెరగాలని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణం ఆ కుటుంబాన్నే తీవ్ర విషాదంలోకి నెట్టివేస్తుందని పేర్కొంటూ, ప్రతి ప్రాణం విలువైనదనే భావనతో రోడ్డు భద్రతపై ప్రజలకు చైతన్యం కల్పించాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు.

## ఘన మద్దిలేటి స్వామి అన్నదాన సత్రానికి రూ.10 వేల విరాళం



**బేతంచెర్ల, జూన్ 6 (ప్రజా జ్యోతి)**నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలోని ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ ఘణ మద్దిలేటి స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రానికి బనగానపల్లెకు చెందిన ఉప్పు మోహన కృష్ణ రూ.10 వేల విరాళాన్ని అందజేశారు. గ్రామీణ వార్త ఎడిటర్ యు. రాజశేఖర్ కుమారుడైన ఉప్పు మోహన కృష్ణ స్వామివారికి చేసిన మొక్కుబడిలో భాగంగా ఈ విరాళాన్ని శనివారం దేవాదాయ శాఖ ఇన్‌చార్జి డిప్యూటీ కమిషనర్, ఆలయ ఉప కమిషనర్ ఎమ్. రామాంజనేయులు కు ఆలయ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ, దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రానికి భక్తులు విరాళాలు అందించేందుకు దేవాదాయ శాఖ ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. భక్తులు తమ విరాళాలను ఆన్‌లైన్ ద్వారా చెల్లించి అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు.

## తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్ ఎన్ రాము జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన

– బి ఎస్ రమేష్ కుమార్



**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: జూన్ 06:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి: తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎస్ రమేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ హిందూపురం మండలం కిరికెర గ్రామ అభివృద్ధికి అంకితభావంతో సేవలందించిన మాజీ సర్పంచ్ హెచ్ ఎన్ రాము మా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు తన పదవీ కాలంలో గ్రామంలో రహదారుల నిర్మాణం తాగునీటి సౌకర్యాల మెరుగుదల పారిశుధ్య కార్యక్రమాల అమలు వీధి దీపాల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేయడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మహిళా సంఘాల అభివృద్ధికి రైతుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటున్న ఆయన సేవలను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా గ్రామా పంచాయితీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న ప్రజానాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా గ్రామంలోని మాజీ సర్పంచ్ తెలుగు దేశం పార్టీ నాయకులు హెచ్ ఎన్ రాము చేసిన సేవలు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని తెలుగుదేశం పార్టీకి యువ నాయకులు పి ఎస్ రమేష్ కుమార్ తెలియజేశారు.

## భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన నేల అందించాలి





**బాపట్ల జూన్ 6 (జ్యోతి జిల్లా ప్రతినిధి)** అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల నేల సారం తగ్గిపోతోందని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే నేల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. పి.వి. సత్యనారాయణ అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, మట్టిలోని పోషకాలు, సూక్ష్మజీవులు తగ్గిపోవడం ఆందోళనకరమన్నారు. జీవ ఎరువులు, సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా నేల సారాన్ని పెంపొందించవచ్చన్నారు. రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాలను మార్చుకోవాలని సూచించారు.వ్యవసాయ విద్యార్థులు గ్రామాల్లోకి వెళ్లి రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు, సమీకృత పోషక నిర్వహణ, పంట వైవిధ్యీకరణ వంటి అంశాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు నేల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ మెగా ర్యాలీ నిర్వహించారు.

# పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ,పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలపై కాకినాడ ట్రాఫిక్–1 సిఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు,అదనపు ఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో ఈ తనిఖీలు చేపట్టారు.డ్రైవ్ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రయాణికులను తరలిస్తున్న 25 ఆటోలను ట్రాఫిక్–1 పోలీస్ స్టేషన్‌కు తరలించి, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆటోల్లో అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ మందిని ఎక్కించరాదని,ముఖ్యంగా స్కూల్ పిల్లల రవాణాలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే ఆటోలకు సైడ్ మిర్రర్లు, భద్రతా గ్రిల్స్, సరైన నంబర్ ప్లేట్లు ఉండాలని, డ్రైవర్లు యూనిఫాం ధరించి లైసెన్స్‌తో పాటు వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.పర్మిట్,ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్,పొల్యూషన్ సర్టిఫికెట్లు మరియు డ్రైవింగ్ లైసెన్సులను కూడా అధికారులు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలపై కూడా డ్రైవర్లకు



అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ మోసాలు,ఫేక్ లోన్లు,డిజిటల్ అరెస్టులు,నకిలీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 112, 100, 1930, 1972 హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్–1 ఇన్‌స్పెక్టర్ ఎన్ రమేష్,ఎస్ఐలు బి. శంకరరావు, పి కిషోర్ కుమార్, సి హెచ్ బోసుబాబు,బివి సత్యనారాయణ పాల్గొన్నారు.

# అత్యధిక వేతనంతో ఉద్యోగం సాధించి సత్తా చాటిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి

**రాయచోటి జూన్ 06 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని శ్రీ సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం.టెక్ (వీఎల్ఎస్ఐ సిస్టమ్ డిజైన్) అభ్యసిస్తున్న విద్యార్థి కే. భవదీష్ నాయుడు ప్రాంగణ నియామకాల్లో విశేష ప్రతిభ కనబరిచి అత్యధిక వేతనంతో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ, ప్రముఖ బహుళజాతి సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించిన పలు దశల ఎంపిక ప్రక్రియలో భవదీష్ నాయుడు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గ్రేడ్ సి–1 విభాగంలో సిస్టమ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యారని తెలిపారు. ఆయనకు రూ.11 లక్షల వార్షిక వేతనం లభించనున్నట్లు వెల్లడించారు. కళాశాలలో విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని, పోటీ పరీక్షలు మరియు నియామక ప్రక్రియల్లో విజయం సాధించేందుకు అవసరమైన అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, మేనేజ్‌మెంట్ ఒ ప్లేస్‌మెంట్స్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐ ఒ ఎంఎల్ విభాగాధిపతి పి. సుబహాన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి. సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్సెస్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్



ఎన్. నాగేంద్రతో పాటు అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

# భూ పోరాటాలకు అధ్యుడు, సీపీఐ అగ్రనేత కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతి సందర్భంగా నివాళి

**బేతంచెర్ల: జూన్ 6(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన భూ పోరాటయోధుడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 112వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి అనంతరం మాట్లాడుతూ..... కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు పేరు చెప్పగానే భూమికోసం, భుక్తి కోసం, శ్రమజీవుల అభ్యున్నతి కోసం జరిగిన అనేక పోరాటాలు ఉద్యమాలు గుర్తుకు వస్తాయి ఆయన భూస్వామ్య కుటుంబంలో పుట్టిన, తండ్రి ధనిక భూస్వామి అయినా కామ్రేడ్ రాజేశ్వరరావు ఒక సాధారణ వ్యక్తిగా నిరాడంబరంగా నిబద్ధతగల కమ్యూనిస్టుగా తన యావత్ జీవితాన్ని పేదల పోరాటాలకు అంకితం చేశారన్నారు, 1914 జూన్ 6న దివిసీమలోని, మంగళాపురం గ్రామంలో జన్మించిన చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడిగా, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ప్రముఖ నాయకులుగా గుర్తింపు, గౌరవం పొందారన్నారు, భూస్వాములను, జమీందారులను ఎదిరించి భూమిలేని పేదల పక్షాన నిలిచి భూమిలేని పేదలలో పేదగా రైతులు ఆర్థిక సామాజిక అభివృద్ధికి కృషి చేశారని పేదల హక్కుల కోసం జరిగే పోరాటంలో తెగింపుగా అక్రమాలను, అన్యాలను ఎదిరించి నిలబడ్డారన్నారు, సామాజిక అంశాలలో లోతైన ఆలోచనతో సంయమనంగా వ్యవహరించే వారని, స్వగ్రాపం మంగళాపురం అటవీ భూమిగా ఉన్న 5000 ఎకరాల భూమిని జమీందారులు అమ్ముకుంటుంటే దానిని ప్రతిఘటించి గ్రామంలోని పేదలకు ఆ భూమి దక్కేవరకు కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు




పోరాటాన్ని నిర్వహించారు. స్వగ్రామంలో ప్రారంభించిన భూ పోరాటాన్ని కృష్ణాజిల్లా అంతట మునగాల పరగణాలోను తర్వాత కాలంలో దేశవ్యాప్త భూ ఆక్రమణ ఉద్యమంగా మలిచిన మహానాయకుడు చంద్ర రాజేశ్వరరావు, సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా 1969 –70 ప్రాంతంలో దేశవ్యాప్త భూ పోరాటానికి నాయకత్వం వహించారని టాటాలు, బిర్లాలు వంటి పారిశ్రామిక దిగ్గజాల ఆక్రమణలో లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించడం, వేలాది మందిని అరెస్టులు జరిగిన లెక్కచేయకుండా భూ సమస్యను నాటి ఇందిరాగాంధీ ప్రభుత్వం గుర్తించేటట్లు చేయడంలో ఆయన ప్రముఖ పాత్ర వహించారు. రాజేశ్వరరావు పోరాట పటిమ పట్ల నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం అనేక రాష్ట్రాలలో భూసంస్కరణ చట్టాన్ని తీసుకు రాగలిగారన్నారు నేటి యువ కమ్యూనిస్టులు ఆయన పోరాట పటిమను వారసత్వంగా చేసుకుని భవిష్యత్తు పోరాటాలకు సమాయత్తం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, మధు, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్, సిపిఐ నాయకులు ఎల్లకృష్ణ, గౌరీ.ఉదయ్, శ్రీను, మనోజ్, గణేష్ , సూర్య,మహబూబ్, నాగేంద్ర, బాబు, తదితరులు పాల్గొన్నారు

# సూర్యలంక టూరిజంపై బ్యాంకుల దృష్టి సారించాలి

**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా అభివృద్ధి, ఉపాధి విస్తరణలో బ్యాంకులు మరింత చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్య, పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల పంపిణీ పెంచాలని కోరారు.జిల్లాలో పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో బ్యాంకులు పెట్టుబడులకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. 85 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని కలిగిన బాపట్ల జిల్లాలో సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. బీచ్ ప్రాంతంలో జెట్‌స్కీ, అడ్వెంచర్ కార్యకలాపాలు, మత్స్యాహార విక్రయ కేంద్రాలు, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయాలకు రుణాలు అందించాలని బ్యాంకర్లను కోరారు. ఒకే రంగంలో అధిక సంఖ్యలో రుణాలు మంజూరు చేయకుండా వివిధ రంగాలకు విస్తరించాలని సూచించారు. అలా చేస్తే కొత్త వ్యాపారాలకు అవకాశాలు పెరిగి స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సకాలంలో రుణాలు





అందించి ఆర్థిక సాధికారతకు తోడ్పడాలని బ్యాంకర్లకు సూచించారు.

# డొంకరాయిలో కలెక్టర్ పర్యటన





**--వరద అంచనాలు పర్యాటకాభివృద్ధిపై సమీక్ష.**

**మోతిగూడెం ప్రజాజ్యోతి జూన్ 06 :** భవిష్యత్తులో సంభవించే వరదల పరిస్థితులు, వాటి ప్రభావం, ముందస్తు అంచనాలపై అవగాహన పెంపొందించుకునే లక్ష్యంతో పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఐఏఎస్ శనివారం డొంకరాయి జలాశయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జలాశయ నిర్వహణ, నిల్వ సామర్థ్యం, నీటి మట్టాల నియంత్రణ విధానాలు, విద్యుత్ ఉత్పత్తి, వరదల సమయంలో చేపట్టే చర్యలపై ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ రాజారావు, డీఈ బాలకృష్ణ కలెక్టర్‌కు వివరించారు. జలాశయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై వరదల సమయంలో ప్రజల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. సీలేరు నది ప్రవాహం, వరదల ప్రభావం, జలాశయ నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డొంకరాయి ఎంపీటీసీ కరకా వెంకటరమణ కలెక్టర్‌ను కలిసి గ్రామ పంచాయతీ పరిధిలో వీఆర్వో లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వీఆర్వో పోస్టు ఖాళీగా ఉండటంతో కుల ధ్రువీకరణ, ఆలస్య జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన దాదాపు 3 వేల దరఖాస్తులు స్థానిక సచివాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీనివల్ల విద్యార్థులు, రైతులు, ఉద్యోగార్థులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్, పీఓ ప్రశాంత్‌కుమార్‌ను ఆదేశించారు. అదేవిధంగా డొంకరాయి, పరిసర ప్రాంతాల్లోని సహజ సౌందర్యం, అటవీ సంపద, జలాశయ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ఎంపీటీసీ వెంకటరమణ కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పర్యాటక మౌలిక వసతులను అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గిరిజన ప్రాంత ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. పర్యటనలో చింతూరు ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి శుభమ్ నోఖ్వల్, చింతూరు ఏఎస్పీ బొడ్డు హేమంత్, వివిధ శాఖల అధికారులు, జెన్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ ఐక్యతకు నిదర్శనంగా పోలేరమ్మ ఉత్సవాలు: నరేంద్ర వర్మ

**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఇమ్మడిశెట్టి వారిపాలెంలో నిర్వహిస్తున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపుల మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామస్తుల ఐక్యతతో నిర్వహిస్తున్న కొలుపుల సంబరాలు ఆనందాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడుతూ ఉత్సవాలను నిర్వహించడం ద్వారా భావితరాలకు మన సంస్కృతిని అందించవచ్చని అన్నారు. అనంతరం గ్రామస్తులు కనకతప్పట్లు, మేళతాళాల మధ్య ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, స్థానిక





ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూ సమస్యలపై అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు

# మురళికి ఫిర్యాదు చేసిన సంకుపర్తి గ్రామ గిరిజన రైతులు





**పరిష్కరించాలని విజ్ఞప్తి.**

**అనంతగిరి మండలం. జూన్ 6. ప్రజాజ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం గుమ్మకోట గ్రామపంచాయతీ పరిధి సంకుపర్తి గ్రామాన్ని అనంతగిరి మండల జనసేన శనివారం నాడు సందర్శించి స్థానిక గిరిజన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో భూ సమస్యలు ఉన్నాయని రైతులు అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు తాత ముత్తాతల కాలం నుండి వారసత్వంగా సంక్రమించిన భూములను కొందరు దగా కోరు భూ వ్యాపారులు భూములను స్వాధీనపరచుకొని తప్పుడు పత్రాలు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి శాశ్వత హక్కులు కలిగి ఉన్నట్లు చూపిస్తున్నారని. ఇది ఎంతవరకు సమంజసం అని అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులు. అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సంబంధించిన భూ సర్వే నెంబర్లు 14/3. 5/1. 9/1. 19/2. 11/1 55.53.1 గల సర్వే నెంబర్లలో గల భూములకు వివాదం జరుగుతుందని అదేవిధంగా 28.సర్వేనెంబర్ చెందిన గిరిజన రైతు సన్యాసి కుమారుడు సుర్ర తమ్మయ్య మృతి చెంది ఉన్నప్పటికీ సదర వ్యక్తి జీవించి ఉన్నట్లు కొందరు వ్యక్తులు తప్పుడు దృక్పత్రాలు సృష్టించి భూముల రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నారని వాస్తవ సమాచారం రైతులు అధ్యక్షుడు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఫిర్యాదుకు స్పందించిన అధ్యక్షుడు తక్షణమే సంబంధిత రెవెన్యూ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ రైతులు. పెద్దలు జనసేన పార్టీ కార్యదర్శి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

**-- శాఖల అధికారులతో ఎమ్మెల్యే బీవీ సమీక్ష**





**ఎమ్మిగనూరు జూన్ 06 (ప్రజా జ్యోతి):** పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయనాగేశ్వర రెడ్డి మైనర్ ఇరిగేషన్, ఎల్ఎల్సీ, జీడీపీ, ఆర్‌డబ్ల్యూఎస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సరఫరా, చెరువులు మరియు కాలువల నిర్వహణ, భూగర్భ జలాల పెంపు, రైతులకు అవసరమైన నీటి అందుబాటు, రానున్న కాలానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ఎమ్మిగనూరునియోజకవర్గంలో ఎలాంటి తాగునీటి లేదా సాగునీటి సంక్షోభం తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువలు, పంపింగ్ వ్యవస్థలు మరియు తాగునీటి వనరులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నీటి సంరక్షణ, సాగునీటి వనరుల అభివృద్ధి మరియు రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టీడీపీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , ఏఎంసీ చైర్మన్, మైనర్ ఇరిగేషన్, ఎల్ఎల్సీ, జీడీపీ, ఆర్‌డబ్ల్యూఎస్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు రెడ్‌క్రాస్ మజ్జిగ పంపిణీ



**బాపట్ల జూన్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మండుటెండల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు బాపట్ల రెడ్‌క్రాస్ భవన ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేశవ కూల్ డ్రింక్స్ నిర్వాహకులు పి. రాధాకృష్ణ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పాదచారులు, కార్మికులు, ప్రజలకు మజ్జిగ అందించారు. వేసవిలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, బి. బాలనా రాయణ, జూలకంటి శాయి, రమణబాబు, నారాయణ భట్టు, నవనీతం, రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో అంగన్వాడీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**--సీడీపీవో పద్మావతి ఆదేశాలతో చేపట్టిన కార్యక్రమం**

**--ముఖ్య అతిథిగా టౌన్ అధ్యక్షులు మూది నారాయణ స్వామి**



**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడునియోజకవర్గం,ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 17, 18 వార్డులలో "అంగన్వాడీ పిలుస్తోంది -- గ్రాడ్యుయేషన్ డే" కార్యక్రమాన్ని శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.సీడీపీవో పద్మావతి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచనలతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.చిన్నారులు అంగన్వాడీ నుంచి పాఠశాల విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేసి,విద్యాభ్యాసంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా 18వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎండగుండి నాగబాబు,సామంతుల గోపి,నాయకులు గొడత రాజు,రాసురు చిన్ని,ముత్యాల బాబురావు తదితరులు పాల్గొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సూర్యకుమారి,అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో విజయ గీతిక భవ్య పుట్టినరోజు సందర్బంగా అన్నా క్యాంటీన్‌లో 500 మందికి అన్నదానం

**-- జ్యోతుల నెహ్రూ,జ్యోతుల నవీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలే మాకు స్ఫూర్తి**

**--మండపాక అప్పన్నదొర వెల్లడి**



**కాకినాడ జిల్లా జూన్ 6 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట సమాజ సేవలో చిన్నారులను భాగస్వామ్యం చేయాలనే గొప్ప సంకల్పంతో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, వెంకటలక్ష్మి దంపతుల మనవరాలు, వరుపుల దుర్గాప్రసాద్ సుమారిక దంపతుల కుమార్తె విజయ గీతిక భవ్య 4వ పుట్టినరోజును జగ్గంపేట ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లో ఘనంగా నిర్వహించారు పేదల సమక్షంలో కేక్ కట్ చేసి చిన్నారి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం దాదాపు 500 మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అప్పన్న దొర మాట్లాడుతూ "మా ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలే మాకు స్ఫూర్తి. చిన్నతనం నుంచే పిల్లలకు సామాజిక సేవ అలవాటు చేయాలనే ఉద్దేశంతో మా మనవరాలు పుట్టినరోజును అన్న క్యాంటీన్‌లో పేదల మధ్య జరుపుకున్నాం" అని తెలిపారు.

# వేల్పు ఉత్సవాలు గ్రామీణ సంస్కృతి వైభవానికి నిదర్శనం

**వేల్పు శుభాలు అందించాలి భక్తి పారవశ్యంలో గాలివీడు మండలం**
**ఎగువగొట్టివీడు గ్రామంతమటంవారిపల్లె లో జరిగిన ఎద్దు వేల్పు**
**సంబరాలలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**గాలివీడు జూన్ 06 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గొట్టివీడు గ్రామ పంచాయతీ పరిధిలోని తమటంవారిపల్లెలో నిర్వహించిన సాంప్రదాయ ఎద్దు వేల్పు మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి గ్రామ ప్రజలు, యువకులు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. రాయలసీమ జిల్లాల నలుమూలల నుంచి తరలివచ్చిన ఇలుగాల్పులు, భక్తులు, గ్రామస్తుల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వేల్పులో ఏర్పాటు చేసిన ప్రతి నాణెం వద్దకు స్వయంగా వెళ్లిన శ్రీకాంత్ రెడ్డి దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసా దాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు జీవన విధానానికి, పశుసంపదకు ప్రతీకగా నిలిచే వేల్పు ఉత్సవాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతున్నాయన్నారు. భక్తి, విశ్వాసం, సామాజిక ఐక్యత కలబోసుకున్న ఇలాంటి వేడుకలు గ్రామీణ జీవన విధానంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ఒకే వేదికపై ఇంత భారీ సంఖ్యలో నాణేలు సమీకరించడం నిర్వాహకుల అంకితభావానికి నిదర్శనమని అభినందించారు. గ్రామీణ సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. భక్తి భావనతో నిర్వహించే వేల్పు ఉత్సవాలు భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు జల్లా సుధర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు తమటం చిన్నరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున నాయుడు, మాజీ సర్పంచ్ లెల్ల ఉమాపతి రెడ్డి, మాజీ ఎంపీపీ బండి చిన్నారెడ్డి, గుమ్మా అమరనాథ రెడ్డి, బండి బశిరెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నకేశవరెడ్డి,9 నాణేల ఇలగాల్పులు, మండలం లోని వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు,యువత పెద్దఎత్తునపాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటరు జాబితా సవరణ కీలకం





**ఓటరు జాబితా పకడ్బందీకి పార్టీ శ్రేణులు కృషి చేయాలి**
**ప్రతి ఓటు విలువైనదే సార్ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**రాయచోటిలో సార్ ప్రత్యేక సమీక్షా సమావేశం**

**రాయచోటి జూన్ 06 ప్రజా జ్యోతి** రాయచోటి మండల పరిషత్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా కార్యక్రమం (సార్)లో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓటరు జాబితా సవరణ, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడం, ఓటరు నమోదులో ఉన్న లోపాలను సరి దిద్దడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి ఓటు విలువైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని సూచిం చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు, ప్రజాప్ర తినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిల్లల్లో నైపుణ్యాల పెంపే లక్ష్యం

**టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్**
**చెర్లగౌరారం గ్రామంలో ఘనంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం**




**నల్లగొండ :** పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలో చన, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశాను సారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఆహుఖ) బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామస్థాయి నుండి పిల్లలకు ప్రజాస్వామ్యంపై అవగాహన కల్పించడం, వారి అభిప్రాయాలను వినడం, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరిచారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై బాలలు చర్చించారు. బాలలతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అభిలాషా బిష్త్ మాట్లాడుతూ పిల్లల హక్కులు, వారి భవిష్యత్ నిర్మాణం సమాజానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లలకు సమయం కేటాయిస్తూ వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. అలాగే చిన్నారులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "పిల్లలే మన భవిష్యత్, వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి" అని ఆమె పేర్కొన్నారు. కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమన్నారు. విద్యతో పాటు పిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామంలో బాలల సమస్యలు, రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యంగిస్థాన్ ఎన్జీఓ, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎంపీడీఓ వేద రక్షిత, సీఐలు ఆదిరెడ్డి, రాము, కరుణాకర్, ఎస్.ఐ అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీఈఓ సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, చెర్లగౌరారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళ చట్టాలపై అవగాహన పెంచుకోవాలి- సిఐ చిరంజీవి



**నందవరం జూన్ 6 (ప్రజాజ్యోతి):** మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మిగనూరు రూరల్ సీఐ చిరంజీవి అన్నారు. శుక్రవారం ముగతి గ్రామం లో మహిళల భద్రత-నేరాల నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు ఏ చిన్న సమస్య వచ్చినా భయపడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు. కుటుంబ కలహాలు తలెత్తినప్పుడు పోలీసులను ఆశ్రయిస్తే కౌన్సెలింగ్ ద్వారానే 90శాతం సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అలాగే 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం చట్టవిరుద్ధమని తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**దాతల సహకారంతో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తాము. అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్**
**అన్ని దానాల్లో అన్నదానం మిన్న రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్**



**రామాపురం జూన్ 06 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి(మం), సానిపాయి వాస్తవ్యులు కీ:శే:పెద్దదేవర రామచంద్రప్ప గారి జ్ఞాపకార్ధంగా ఆయన కూతురు పగడాల నాగరత్న,అల్లుడు పగడాల రవీంద్ర(వైష్ణవి స్కూల్) గార్ల ఆర్థిక సహాయం తో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాతలు పగడాల నాగరత్న,రవీంద్ర లు మాట్లాడుతు ఈ రోజు కీ:శే: పెద్దదేవర రామచంద్రప్ప గారి జ్ఞాపకార్థంగా మా వంతుగా ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్. మహమ్మద్,దాత కుటుంబ సభ్యులు వెంకటేష్, ఆశ్రమం మేనేజర్ సుబ్బయ్య, దేవనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం

**హైదరాబాద్ :** తెలంగాణలోని పలు జిల్లాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వాన కారణంగా అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు పట్టణాలు, గ్రామాల్లో రహదా రులపై వర్షపు నీరు ఉద్ధృతంగా ప్రవహించడంతో సాధారణ జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, కరీంనగర్ పట్టణం, హుజూరాబాద్, సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలతో పాటు ములుగు జిల్లాలోని మల్లంపల్లి, వెంకటాపూర్, ములుగు మండలాల్లో వర్షం బీభత్సం సృష్టించింది. పలుచోట్ల రోడ్లు వాగులను తలపించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి.

# సింగరేణిలో భారీ కుంభకోణం.. రూ.1,600 కోట్ల

**బొగ్గు మాయంపై న్యాయ విచారణకు కేటీఆర్ డిమాండ్**

**ఖమ్మం :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో సుమారు రూ. 1,600 కోట్ల విలువైన 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. ఈ భారీ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి కేటీఆర్ ఒక లేఖ రాశారుసింగరేణిలోని పలు స్టాక్‌యార్డులలో బొగ్గు నిల్వల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. రికార్డుల ప్రకారం బొగ్గుపై సెస్, ఆదాయపు పన్ను చెల్లించినప్పటికీ, క్షేత్రస్థాయి తనిఖీల్లో నిల్వల మధ్య భారీ వ్యత్యాసం కనిపించిందని వివరించారు. ఈ వ్యవహారం వెనుక బొగ్గును అక్రమంగా తరలించి బహిరంగ మార్కెట్‌లో విక్రయించిన భారీ కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఈ కుంభకోణం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హస్తం ఉందని, లేదా బాధ్యులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేంద్రంలోని బీజేపీ మంత్రులకు మధ్య లోపాయికారీ సంబంధాలు ఉన్నాయేమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ స్కామ్‌ను బయటపెట్టకుండా ఉండేందుకే తమ పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.


# కరీంనగర్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెన్షనర్ల నిరసన

**ముకరంపుర :** మే నెలకు సంబంధించిన పెన్షన్ ఇంత వరకు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ విద్యుత్ సంస్థ కరీంనగర్ సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ సంస్థ పెన్షనర్లు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కరోనా సమయంలోనూ సకాలంలో పెన్షన్ చెల్లించినా, ప్రస్తుతం మాత్రం జూన్ 6 వ తేదీ వరకు కూడా పెన్షన్ చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పలువురు పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ సర్కిల్ పరిధిలో అన్ని క్యాడర్లకు చెందిన 2వేల మంది పెన్షనర్లు ఉన్నారని పేర్కొన్నారు. రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ చెల్లింపుల కోసం జెన్కో లో ప్రత్యేకంగా ట్రస్ట్ ఉందని, ప్రతినెలా ఇదే ట్రస్ట్ ద్వారా తమకు పెన్షన్ విడుదల అవుతుందని తెలిపారు.

# టాలీవుడ్ హీరోయిన్ల పాత్రలపై విమర్శలు.. గట్టి కౌంటర్ ఇచ్చిన నటి ఆషికా రంగనాథ్!



సౌత్ ఇండియన్ కమర్షియల్ సినిమాలలో, ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలలో హీరోయిన్ల పాత్రల నిడివి, వారి ఎంపికలపై వచ్చే విమర్శలకు ప్రముఖ నటి ఆషికా రంగనాథ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ వంటి టాప్ స్టార్స్ సరసన కేవలం భారీ రెమ్యునరేషన్, క్రేజ్ కోసమే హీరోయిన్లు నటిస్తున్నారని, నటనకు స్కోప్ లేని పాత్రలను గుడ్డిగా ఒప్పుకుంటున్నారని విమర్శకులు చేసే ఆరోపణలను ఆమె తీవ్రంగా తిప్పికొట్టారు. నటీమణులకు మద్దతుగా పరిశ్రమలోని అసలు వాస్తవాలను వివరిస్తూ ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ప్రాధాన్యత లేకుండా పోవడానికి నటీమణులను నిందించడం ముమ్మాటికీ తప్పని, దీని వెనుక సినిమా ఇండస్ట్రీ నడిచే ఒక పెద్ద వ్యాపార వ్యవస్థ ఉందని ఆషికా పేర్కొన్నారు. చాలా మంది హీరోయిన్లకు ఇలాంటి భారీ పాన్-ఇండియా సినిమాల్లో నటించడం అనేది కేవలం నటనకు సంబంధించిన ఎంపిక మాత్రమే కాదని, తమ కెరీర్‌ను మార్కెట్‌లో నిలబెట్టుకోవడానికి చేసే ఒక వ్యూహాత్మక నిర్ణయమని (క్రాతీఫ్వస్త్రఅఎ స్పష్టం చేశారు. సాధారణంగా పెద్ద కమర్షియల్ చిత్రాలలో హీరోయిన్ పాత్రలు కేవలం యాక్షన్ సీక్వెన్స్‌ల మధ్యలో వచ్చే గ్లామరస్ విరామాలు లాంటివని, హీరోయిన్ స్వంత ఇమేజ్ కంటే హీరో ఎలివేషన్‌ను పెంచేలాగే ఆ పాత్రలను చాలా జాగ్రత్తగా డిజైన్ చేస్తారని అభిప్రాయపడ్డారు. అందుకే నటీమణులపై అనవసర నిందలు వేయడం ఆపి, ఇప్పటికీ ఇలాంటి గ్లామర్ పాత్రలనే ప్రేక్షకులు ఇష్టపడతారని నమ్ముతున్న మేకర్స్‌ను, ఈ పాతకాలపు వ్యవస్థను ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. నటీనటులు ఎప్పుడైనా తమకు వచ్చే అవకాశాల పరిధిలోనే బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తారని, పెద్ద ప్రాజెక్ట్‌లలో భాగమవడం ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారని తెలిపారు. ఒక సినిమాలో హీరోయిన్ పాత్ర సరిగ్గా రాయబడకపోతే ఆ తప్పు రచయితలు, దర్శకులదే కానీ.. ఆ పాత్రల్లో నటించిన మహిళలది కాదని ఆషికా రంగనాథ్ చెప్పుకొచ్చారు.




## మూడు భాషల్లో డబ్బింగ్ చెప్పిన విజయ్ సేతుపతి.. జూన్ 8న 'స్లమ్‌డాగ్' టీజర్

టాలీవుడ్ దర్శకుడు పూరీ జగన్నాథ్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ప్యాన్ ఇండియా చిత్రం 'స్లమ్‌డాగ్ 33 టెంపుల్ రోడ్' నుంచి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్ర టీజర్ కోసం నటుడు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి డబ్బింగ్ పూర్తి చేసినట్లు పూరీ జగన్నాథ్ శనివారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ అప్‌డేట్‌లో అసలు విషయం ఏంటంటే.. విజయ్ సేతుపతి కేవలం ఒక భాషలోనే కాకుండా ఏకంగా మూడు భాషల్లో (తెలుగు, తమిళం, హిందీ) స్వయంగా డబ్బింగ్ చెప్పారు. ఈ విషయాన్ని పూరీ జగన్నాథ్ తన ఎక్స్ ఖాతాలో పంచుకుంటూ, విజయ్ సేతుపతి తన సొంత వాయిస్‌తో మూడు భాషల టీజర్‌కు అద్భుతమైన వాయిస్‌ను అందించారని, ఈ చిత్ర టీజర్‌ను జూన్ 8వ తేదీ సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గతేడాది జూలైలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి ప్రేక్షకుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తిగా ముగిసిందని, ప్రస్తుతం అన్ని భాషలకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. గతంలో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి స్టైలిష్ గాగుల్స్ ధరించి, చేతిలో రక్తం అంటిన కత్తితో, కరెన్సీ నోట్ల పెట్టెల మధ్య నిలబడి ఉన్న లుక్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై పూరీ జగన్నాథ్, ఛార్మీ కౌర్, జేబీ నారాయణరావు కొండ్రోల్ల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ భాగస్వామ్యంతో ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి టబు, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరి పాత్రలు కథను మలుపు తిప్పే విధంగా ఎంతో బలంగా ఉంటాయని సమాచారం. హీరోయిన్ సంయుక్త పాత్ర ఎమోషనల్ గా, నటనకు మంచి స్కోప్ ఉన్నదిగా ఉంటుందని, ఈ పాత్ర పట్ల ఆమె ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు బ్రహ్మాజీ, వీటీవీ గణేష్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపిస్తారు. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో తన అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న జాతీయ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.




## సుడిగాలి సుధీర్‌కి జోడీగా బిగ్ బాస్ బ్యూటీ

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'సుధీర్స్ జోకర్'. బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఈ చిత్రంతో హీరోయిన్ గా పరిచయం కాబోతోంది. ఈ చిత్రంలో అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని విజయ్ డొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు హీరోయిన్ అయేషా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. 'సుధీర్స్ జోకర్' చిత్రంలో ఆమె షాలినీ అనే క్యారెక్టర్ లో తన అందంతో పాటు పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని అలరించబోతోంది. రీసెంట్ గా హీరో సుడిగాలి సుధీర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'సుధీర్స్ జోకర్' మూవీ బ్యాంగర్ కు హ్యూజ్ రెస్పాన్స్ దక్కింది. ఒక ఇంట్రెస్టింగ్ కమర్షియల్ ఎంటర్ టైనర్ చూడబోతున్నామనే ఎక్స్ పెక్టేషన్స్ ఈ మూవీపై ఏర్పడుతున్నాయి.

## సమాజంలో మహిళలపై ఇంకా వివక్ష కొనసాగుతోంది.. బాలీవుడ్ నటి మాధురీ దీక్షిత్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ద్వంద్వ ప్రమాణాలపై, పితృస్వామ్య మనస్తత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు బాలీవుడ్ సీనియర్ నటి మాధురీ దీక్షిత్. ప్రేమ, బంధాల విషయంలో పురుషులను ఒకలా, స్త్రీలను మరోలా చూసే వివక్ష సమాజంలో ఇంకా బలంగా నాటుకుపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పురుషుల శృంగార ఎంపికలను సమాజం గొప్పగా చూస్తుందని, అదే సమయంలో మహిళలు అలాంటి ఎంపికలు చేసుకుంటే తప్పుగా చిత్రీకరిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా పితృస్వామ్య సమాజమని, కాలం మారుతున్నా మొదటి నుంచి ఉన్న ఆ పాత ఆలోచనలే కొనసాగుతున్నాయని విమర్శించారు. పురుషుడికి ఎక్కువ మంది గర్ల్‌ఫ్రెండ్స్ ఉంటే అతడిని 'క్యాసనోవా' అని పిలుస్తూ గొప్పగా చూస్తారని, అదే ఒక మహిళకు ఎక్కువ మంది బాయ్‌ఫ్రెండ్స్ ఉంటే ఆమెను ఎంతో నెగెటివ్‌గా చూస్తూ రకరకాల పేర్లతో దూషిస్తారని ఆమె స్పష్టం చేశారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్న తన తాజా చిత్రం 'మా బెహన్' సమాజం సృష్టించిన ఇలాంటి సాంప్రదాయ నిబంధనలను, కట్టుబాట్లను బద్దలు కొడుతుందని 59 ఏళ్ల మాధురీ దీక్షిత్ తెలిపారు. ఈ సినిమాలో సమాజం సృష్టించిన ప్రతి నియమాన్ని తాము బ్రేక్ చేశామని, ఆ పాత్రలు చేస్తున్నప్పుడు తాము ఎంతో ఆనందించామని చెప్పారు. ఇందులోని పాత్రలు ఎంతో గందరగోళంగా, నిజ జీవితంలో ఉండే సాధారణ మనుషులకు ఎంతో దగ్గరగా, రిలేటబుల్‌గా ఉంటాయని ఆమె వివరించారు. సురేష్ త్రివేణి దర్శకత్వంలో తెరకెక్కిన 'మా బెహన్' ఒక బ్లాక్ కామెడీ థ్రిల్లర్ చిత్రం. ఇందులో మాధురీ దీక్షిత్‌తో పాటు తృప్తి డిమ్రి, ధరణ దుర్గా, రవి కిషన్, గీతాంజలి కుల్కర్ణి, అరుణోదయ్ సింగ్, శార్దూల్ భరద్వాజ్ కీలక పాత్రలు పోషించారు.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,